# హాస్యానందం


తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

సంపూర్ణ హాస్య మాస పత్రిక
డిశంబర్-2020
₹ 20/-





శ్రీయండమూరి
వీరేంద్రనాథ్
నిర్వహించిన
కార్టూన్ పోటీ
ఫలితాలు


## తెలుగు టీవీ సీరియళ్ల
## ప్రత్యేక సంచిక


అంటే వీళ్ళు ఆర్గానిక్ ఫుడ్ మాత్రమే
తిని బతికేటోళ్ళన్నమాట
ఆర్గానిక్ మెన్
ఇచ్చట ఆర్గానిక్ మానవులు అమ్మబడును


ఒరే సన్నాసి.. ఈసారి
కరెంటు బిల్లు ఎంతొచ్చిందిరా?


బంధువులింటికి వచ్చేటపుడు తింటానికి కనీసం
ఒకట మనిషినైనా పట్టుకురావాలన్న జ్ఞానం కూడా
లేకుండా ఎలా చేతులూపుకుంటూ వస్తున్నాడో
చూడు మీ వియ్యంకుడు..!!




నిన్న టీవీ ఇంటర్వ్యూలో నా విజయం
వెనక ఒక స్త్రీ ఉందన్నారు..నేనయితే
ఖచ్చితంగా కాదు..ఇంకెవత్తదె??


పెళ్ళావిడ అలా నిద్రపోగానే ఇలా వచ్చేస్తానని
ప్రెసిడెంటుగారు మెసేజ్ పెట్టారు..
భార్యాబాధితుల
అర్థరాత్రి
వార్షిక సమావేశం

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

సంపాదకులు: రాము.పి

డిశంబర్-2020

18వ సంవత్సరం ✦ 198 వ సంచిక

*Publisher& Editor*- Ramu.P

*Full Pillar*- Bnim

*Well Wishers:*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

*D.T.P*
P. Ramalakshmi, 9440304993

*Perpetuals*
A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat




ముఖచిత్రం: వర్ష

కార్టూన్: ఎస్.వి.రమణ


సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా
రూ.5000/-లు


## హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు...ఆప్తులకు...
సన్నిహితులకు హాస్యాభివందనాలు.**

**ఈ** రోజుల్లో పత్రిక నిర్వహణ కత్తిమీద సాము లాంటిది! అయితే ఆత్మీయులైన మహామహుల ఆశీస్సుల వలన ఏ ఒడిదుడుకులు లేకుండా 'నవ్వులయజ్ఞం' నిర్వహిస్తోంది హాస్యానందం. హాస్యానందాన్ని అభిమానించటమే కాకుండా అండదండలు అందిస్తున్న ఆత్మీయులందరికీ పేరు పేరునా... ముఖ్యంగా డాక్టర్ కె.వి.రమణ గారికి నమస్సుమాంజలులు.

కార్టూనిస్టులను, రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కార్టూన్ పోటీలు, హాస్యకథల పోటీలు నిర్వహిస్తున్నాం. దీనికి సహకారం అందిస్తున్న అందరికీ కృతజ్ఞతలు.

ఈ సంచిక 'టీవీ సీరియళ్ళ ప్రత్యేక సంచిక'గా రూపొందించటం జరిగింది. ఇందులో ప్రచురించిన 5 కథలకు 1000రూపాయలు చొప్పునా, 10 కార్టూన్లకు 500రూపాయలు చొప్పునా, మొత్తం రూ.10,000లు బహుమతి ఇస్తున్న శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారికీ, 10వేల రూపాయలు బహుమతులతో కార్టూన్ పోటీ నిర్వహించిన శ్రీ యండమూరి వీరేంద్ర నాథ్‌గారికీ, 'చక్కెరకేళీ' పేరడీ పాటల పోటీలకు 10వేల రూపాయలు బహుమతి ప్రకటించిన డా॥ రామకుమార్‌గారికీ కృతజ్ఞతాభివందనాలు. మరో కార్టూన్ పోటీని ప్రకటించిన శ్రీ కనపర్తి చిట్టిబాబుగారికి కృతజ్ఞతలు.

వీరందరి అభిమానాన్ని, నమ్మకాన్ని చూరగొన్న హాస్యానందం ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తుందని తెలియజేస్తూ...

అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...

Ramu.P



**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**



**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.


Smile in every page Satisfaction in every smile

నవ్వుకు కారణం ఆనందం!

# ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...


## కథలు

| | | |
|---|---|---|
| అన్యోన్యం | -డా॥ చివుకుల పద్మజ | -16 |
| టీవీ సీరియళ్ళు చూదము రారండి | -యు. విజయశేఖర రెడ్డి | -18 |
| భలే ఇల్లాలు!! | -ప్రసాద్ కాజ | -22 |
| కనువిప్పు | -కె.వి.సూర్యనారాయణ | -28 |
| దీపారాధన! | - రంగనాథ్ సుదర్శనం | -36 |
| టంగ్...టంగ్! | -అభిమన్యు | -40 |
| 'సీ'రియల్ చూపులు | -బుద్ధవరపు కామేశ్వరరావు | -42 |
| తీగపాకం | -గంగాధర్ వడ్లమన్నాటి | -46 |

## సీరియల్స్

| | | |
|---|---|---|
| సుందరి-సుబ్బారావు | -మల్లాదివెంకటకృష్ణమూర్తి | -12 |
| ఇందు చందు-నవ్వులవిందు | -కండ్లకుంట శరత్‌చంద్ర | -32 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -25 |
| ఫన్‌పంచ్-సెంటర్ అట్రాక్షన్ | -గుండు సుదర్శన్ | -26 |

## ప్రత్యేకం

ప్రఖ్యాత రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారు నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు -10

సీరియళ్ళ సిత్రాలు -24,48

టీవీ సిరీయల్స్' బిట్లు- కండ్లకుంట శరత్‌చంద్ర

## కార్టూన్ శీర్షికలు...

| | |
|---|---|
| కిక్కిక్కిక్కిక్కి | -2 |
| సినీటూన్ | -4 |
| రాజకీయం | -5 |
| నవ్వులబడి | -6 |
| శంకర్‌గారి రేఖాశిస్సులు | -8 |
| ప్రోత్సాహక బహుమతులు | |
| -9కింకారావం | -21 |
| అదన్నమాట | -21 |
| రాజాధిరాజరాజమార్తాండ | -21 |
| లబోదిబోలు | -21 |
| నవ్వే ఆనందం | -31 |
| లాఫింగ్‌పిల్ | -31 |
| మన జనాలు | -31 |
| ఫ్యూచర్ పంచ్ | -31 |
| టింకు | -49 |
| చిత్రహాసం | -49 |
| ఆఫీస్ టూన్ | -49 |
| మిస్టర్ కాక్ | -49 |
| ది బెస్ట్ కార్టూన్ | -51 |


**కథలకు బొమ్మలు-**
వెంకట్, దయాకర్, కృష్ణ.


### ఈ సంచికలో కార్టూనిస్టులు

✦ సుభాని
✦ సరసి
✦ గోపాలకృష్ణ
✦ లేపాక్షి
✦ బాచి
✦ బన్ను
✦ రామశర్మ
✦ రామ్‌శేషు
✦ గాంధి
✦ నాగిశెట్టి
✦ నాగ్రాజ్
✦ కృష్ణ
✦ సాయికృష్ణ
✦ కామేష్
✦ చక్రవర్తి
✦ అర్జున్
✦ తోపల్లి ఆనంద్
✦ మోహన్ కుమార్
✦ కళాధర్
✦ టి.ఆర్.బాబు
✦ చైతన్య
✦ అరుణ్
✦ ప్రసిద్ధ
✦ శ్రీధర
✦ పద్మ
✦ శరత్‌బాబు
✦ వనజశ్రీ
✦ వర్మ
✦ టి.భాస్కర్
✦ ప్రభాకర్
✦ వేణు
✦ పైడి శ్రీనివాస్
✦ ఎస్.ఎస్.రావు
✦ ఎస్.వి.రమణ
✦ గుత్తుల శ్రీనివాసరావు
✦ ప్రసాద్ కాజ
✦ రంగాచారి
✦ శేషు
✦ టి.భాస్కర్
✦ ఎన్.ధీరజ
✦ స్వాతికృష్ణ
✦ పులిపాక
✦ సుందరం
✦ క్రిప్
✦ జెన్నా
✦ పెండేల
✦ జి.ఎస్.ఆర్
✦ సునీల్
✦ జెఎన్నెమ్
✦ శంబంగి
✦ అయ్యప్ప

## సినీటూన్




BANNU*





# రాజ'కీ'యం

-సుభాని










బుక్‌స్టాల్ వద్ద నిద్రమానుకుని నిరీక్షించకండి...
హాస్యానందంకి చందాదారులుగా చేరండి!
పత్రిక సరాసరి మీ గుమ్మంలోకే వస్తుంది!!




ఒక్కేడాదికి జస్ట్ 300 రుపీస్!
రెండేళ్ళకి ఓన్లీ 500 రుపీస్!

జీవిత చందా 5000 రుపీస్

జీవితచందాదారులకు-
ప్రతినెలా పత్రిక రిజిస్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
సంవత్సరానికి ఒక నెలలో పుట్టినరోజు/పెళ్ళిరోజు శుభాకాంక్షలు / మీ వ్యాపార ప్రకటన పత్రికలో ప్రచురిస్తాం.

వివరాలకు 98496 30637 నెంబరుకు సంప్రదించండి!




✦ **ఆర్.హిమబిందు, ముంబై**

**మి**నీ హాస్య కథలతో రూపొందిన నవంబర్ హాస్యానందం పత్రిక చాలా బాగుంది. ఇరవై హాస్య కథలతో రూపొందిన ఈ సంచిక నిజంగా ప్రత్యేక సంచిక అన్పించింది. కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా మొదటి బహుమతి పొందిన కథ 'నేటి భారతం' సూపర్. దూర్వాసుని శాపవిమోచనం జరిగి మన దేశంలో రాజకీయ పరిస్థితులు మారాలని ఆశిస్తున్నాను.

✦ **వి.రామకృష్ణ, విశాఖపట్టణం**

**శ్రీ**దండెంరాజు ఫౌండేషన్ వారు నిర్వహించిన మినీ హాస్యాకథల పోటీలో గెలుపొందిన కథలతో రూపొందిన నవంబర్ హాస్యానందం సంచిక వినూత్నంగా ఉంది. పేజీ డిజైన్లు అందంగా ఉన్నాయి. మీ శ్రద్ధ ప్రతి పేజీలోనూ ప్రస్ఫుటమయ్యాయి. ఇక మధ్య పేజీలో మల్లాదిగారి ప్రశ్నలకు 'గుండు' సుదర్శన్‌గారి సమాధానాలు సూపర్. సమ ఉజ్జీలుగా అనిపించారు ఇద్దరూను. ఇక రెండవ పేజీలో ప్రచురించిన 'రావణ బ్రహ్మానందం' కార్టూన్లు చాలా వైరైటీగా అనిపించింది. మొత్తం మీద పత్రిక ఆసాంతం అలరించిందంటే అతిశయోక్తి కాదు!




✦ **సి. హెచ్.రాజశేఖర్,హైదరాబాద్**

**20** మినీహాస్య కథలతో ఎక్కువ పేజీలతో రూపొందిన నవంబర్ సంచిక అద్భుతం! ప్రతి ఎడమ పేజీలో వచ్చిన కథాచిత్రాలు ముచ్చటగా ఉండి పత్రిక అందాన్ని సంతరింపజేసాయి. చిత్రాకారులు చైతన్యగారికి అభినందనలు.

✦ **పి.రాజేశ్వరి, రాజమండ్రి**


**మ**ల్లాదిగారి ఫన్ ప్రశ్నలకు సుదర్శన్‌గారి పంచ్ సమాధానాలు బావున్నాయి. నవ్వించేవి కొన్నైతే ఆలోచింపజేసేవి కొన్ని కలిసి సెంట్రల్ అట్రాక్షన్ పేరుని సార్థకం చేశాయి. 20 మినీ హాస్యకథలతో రూపొందిన ఈ సంచికలో అన్ని కథలు బావున్నాయి. ఇక 'హాయ్ సానందంగా'లో ఎడిటర్‌గారు చెప్పినట్లు– 'మనం చేసే ఏ వృత్తినైనా దైవంగా భావించి, దాన్ని గౌరవించి, శ్రద్ధగా చేస్తే మన వృత్తిలో మనం రాణించడం తథ్యం!' అన్నమాటలు స్ఫూర్తిమంతంగా అనిపించింది. పత్రిక నిర్వహించటంలో మీ 'అంకితభావం' మీ ఎడిటోరియల్ చదివాక నాకు అవగతమయ్యింది. ఆల్ ది బెస్ట్!

✦ **పిల్లి ఆనంద్‌బాబు, కర్నూలు**

**న**వంబర్ హాస్యానందం, 20 మినీ హాస్య కథలతో నవ్వులు పూయించింది. మా ఇంటిల్లిపాది పత్రికని బాగా ఎంజాయ్ చేశాము. కథలకి బొమ్మలు కూడా చాలాబావున్నాయి. 'రావణబ్రహ్మానందం' కార్టూన్లు సరికొత్తగా ఉన్నాయి. కార్టూనిస్ట్ లేపాక్షిగారికి అభినందనలు.

✦ **ఆర్.కిరణ్మయి, గుంటూరు**

**హా**స్యానందం– ఆరోగ్యకరమైన హాస్యానికి చిరునామా! మా పిల్లలు పేజీ పేజీ చదువుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. మేము కూడా ధైర్యంగా పత్రికని ఇచ్చేస్తున్నాము. ఎందుకంటే ఎలాంటి అభ్యంతకరమైన హాస్యం ఉండదు కాబట్టి! మీ కృషికి మా అభినందనలు. ఇలాగే హాస్యానందం పదికాలాలపాటు వర్ధిల్లాలని మా కోరిక.






ప్రముఖ కార్టూనిస్ట్
శ్రీ దాస్ గారి శ్రీమతి
**గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం**
వారి కుమార్తెలు శ్రీమతి స్పందన,
శ్రీమతి సునీలలు
ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.

| | |
|---|---|
| మొదటి బహుమతి | -రూ.3,500/- |
| రెండవ బహుమతి | -రూ.2,500/- |
| మూడవ బహుమతి | -రూ.1,500/- |
| 5 ప్రత్యేక బహుమతులు | -రూ.500/- |

**కార్టూన్లు పంపవలసిన చిరునామా:**

**A.SREEDHAR**, Advocate,
205, Capital Greens Apartments,
Asram Road,
Behind CSR Kalyana Mandapam,
**TADEPALLI** Centre,
Guntur District- 522 501.
**Cell:9848992433**

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ :**
**20-12-2020**

## శ్రీ కనపర్తి చిట్టిబాబు (SBI)
## హాస్యానందం సౌజన్యంతో
## నిర్వహిస్తున్న
## కార్టూన్ పోటీ



కార్టూన్ ఇష్టులు
**శ్రీ కనపర్తి చిట్టిబాబుగారు**
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే
సంకల్పంతో హాస్యానందంతో కలిసి
ఈ పోటీని నిర్వహిస్తున్నారు.
కార్టూనిస్టులందరూ పాల్గొని
ఈ పోటీని విజయవంతం చేయాలని మనవి.

| | |
|---|---|
| మొదటి బహుమతి | -రూ.3,000/- |
| రెండవ బహుమతి | -రూ.2,000/- |
| 10 ప్రత్యేక బహుమతులు | -రూ.500/- |

**నిబంధనలు:**

- ఒకోక్కరు ఒక కార్టూన్ మాత్రమే పంపాలి!
- అంశం: **నేటి స్వామీజీలు**
- 300 dpiలో స్కాన్ చేసి మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.
- ఫలితాల విషయాల్లో ఎలాంటి వాదోపవాదాలకు తావులేదు.
- ఫిబ్రవరి నెలలో విశాఖపట్నంలో బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. వివరాలు ఫిబ్రవరి హాస్యానందం సంచికలో ప్రచురిస్తాం.



**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 10, జనవరి, 2021**

# Shankar గారి రేఖాశీస్సులు

**'డిశంబర్' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ**
**జన్మదిన శుభాకాంక్షలు.**
-హాస్యానందం



బాపు-డిశంబర్, 15



మోహన్-డిశంబర్, 24



శంకు-డిశంబర్,16



పద్మ-డిశంబర్,3




కె.వి.సుబ్రహ్మణ్యం-డిశంబర్,10



కళాసాగర్-డిశంబర్,10




మాంట్‌క్రిష్టో-డిశంబర్,12




రంగాచారి-డిశంబర్,12




రవికిషోర్-డిశంబర్,18



గాంధి-డిశంబర్,20



ఆనంద్-డిశంబర్,23



సురేంద్రనాథ్-25



సాయికృష్ణ-డిశంబర్,30

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం**

**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు**

అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత **-తోపల్లి ఆనంద్**

## ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ ! ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.



ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్- **రామశర్మ**

కార్టూన్ 51 వ పేజీలో




కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్.

**(జె. శ్రీరామచంద్రమూర్తి గారు)**

వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం

**కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని**


హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి

ఒక మంచి కార్టూన్‌కి

**ప్రతినెలా 500 రూపాయలు**

**బహుమతిగా ఇస్తున్నారు.**

ఈనెల బహుమతి పొందిన కార్టూన్



# ప్రఖ్యాత రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారు
# నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు

**నా మాట**




**పో**టీకి రెండు వందల పైగా ఎంట్రీలు వచ్చాయి. ఇన్ని వస్తాయని ఊహించలేదు. సంతోషం. ఆంధ్రదేశంలో కార్టూనిస్టుల సంఖ్య పెంచాలనీ, కొత్తగా బొమ్మలేసే వారికి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీ నిర్వహించటం జరిగింది. అది దృష్టిలో పెట్టుకుని, బొమ్మ అందంగా లేకపోయినా పాఠకులని 'ఆలోచనలో పడేసేటట్టు' ఉంటే ప్రోత్సాహం ఇవ్వమని హాస్యానందం అధినేత 'రాము'కి చెప్పాను.

రెండు గీతలు గీసి పైన ఒక జోక్ వ్రాస్తే అదే కార్టూన్ అని కొందరు తప్పుగా అనుకుంటారు. వ్రాసిన దాన్ని బొమ్మ సపోర్ట్ చేస్తే నిశ్చయంగా అది ఉత్తమ కార్టూన్.


కార్టూన్ల మీద ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది. బహుమతి రావాలంటే బొమ్మ 'నీట్'గా బాగుండాలని కొందరు న్యాయనిర్ణేతల అభిప్రాయం. 'బొమ్మకి ప్రాముఖ్యం లేదు. చెప్పవలసిన విషయం/నవ్వు రావటం ముఖ్యం' అని మరికొందరి భావం. సామాజిక స్పృహ మరి కొందరి అభిరుచి. **జడ్జో భిన్న రుచిః.** మరి ఫైనల్ జడ్జిమెంట్ ఎలా ఉంటుందో మీతో పాటూ నేను కూడా ఉత్సుకంగా చూస్తాను. పాల్గొన్న అందరికీ అభినందనలు, అభివందనలు.


**-యండమూరి వీరేంద్రనాథ్.**


## 5000 రూపాయలు బహుమతి గెలుచుకున్న కార్టూన్




# 1000 రూపాయలు బహుమతి గెలుచుకున్న (5) కార్టూన్లు







ప్రఖ్యాత రచయిత శ్రీయండమూరి వీరేంద్రనాథ్‌గారు హాస్యానందంతో కలిసి నిర్వహించిన కార్టూన్‌పోటీని విజయవంతం చేసిన కార్టూనిస్టు మిత్రులకు కృతజ్ఞతలు. కార్టూనిస్టులను ప్రోత్సాహించాలని, కొత్త కార్టూనిస్టుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీకి ఎక్కువ ఎంట్రీలు రావడమే కాకుండా మంచి మంచి కార్టూన్లు కూడా వచ్చాయి. అయితే కొత్తగా కార్టూన్లు వేసే వారు కనీసం పద్ధతులు పాటించలేదు. ఇంకాస్త శ్రద్ధ వహిస్తే మంచి కార్టూనిస్టులుగా రాణిస్తారు. కార్టూనిస్టులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.

–ఎడిటర్



# సుందరి-సుబ్బారావు
(వీళ్ళ పెళ్ళైంది!)

మల్లాది వెంకటకృష్ణమూర్తి

> ఇందులో జరిగిన కథ ఉండదు... అంతా జరుగుతున్న కథనే!..
> కాబట్టి ఇక్కడ్నుంచే మళ్ళీ చదవటం మొదలెట్టేయండి!

**"నాకు పెళ్ళై ఇవాల్టికి నలభై రెండేళ్ళైంది. ఐనా నేను ఆమెని ఇంకా ప్రేమిస్తున్నాను. ఆమెని ఎప్పటికీ మర్చిపోలేను." సుబ్రావ్ తన కొలీగ్ గ్రీష్మారావుతో చెప్పాడు.**

**"నేను అలా ఊహించలేదు. అది గొప్ప విషయం." గ్రీష్మారావు మెచ్చుకున్నాడు.**

**"అవును. మా ఆవిడకి నా ప్రేమ గురించి తెలిస్తే మాత్రం గొప్ప గొడవలు అవుతాయి." సుబ్రావ్ చెప్పాడు.**

**సుందరి,** సుబ్రావ్‌లు ముసలివాళ్ళయ్యారని ఋజువు చేసే సంఘటన ఆ రోజు జరిగింది.

మాల్‌లోంచి బయటకి వచ్చి చూసుకుంటే హేండ్‌బేగ్‌లో కారు తాళంచెవి కనిపించలేదు. దాన్ని కార్లో ఉంచి లాక్ చేసానని గ్రహించింది.

వెంటనే కారు దగ్గరకి వెళ్ళి చూస్తే కారు లేదు! దాన్ని దొంగలు ఎత్తుకు వెళ్ళారని తేలిగ్గా ఊహించింది. వెంటనే పోలీసులకి సెల్ ఫోన్ లోంచి ఫోన్ చేసి తన పేరు, తన కారు పోయిన ప్రదేశం, కార్‌నంబర్, కంపెనీ, రంగు మొదలైన వివరాలని ఇచ్చి ఫిర్యాదు చేసింది.

తర్వాత ఇబ్బందికరమైన ఫోన్ కాల్‌ని తన భర్తకి చేసి చెప్పింది.

"ఏమండీ! నేను కారు తాళం చెవిని ఇగ్నీషన్‌కే వదిలేస్తే కారుని దొంగలు ఎత్తుకుపోయారు."

కొద్ది క్షణాల బరువైన మౌనం తర్వాత సుబ్రావ్ కంఠం వినిపించింది.

"ఇడియట్... నిన్ను నేను మాల్ దగ్గర దింపాను."

"ఓ! ఐతే మీరు వచ్చి నన్ను ఎక్కించుకోండి." సుందరి ఆనందంగా చెప్పింది.

"నేను పోలీసులకి నా కారుని దొంగిలించలేదని నచ్చచెప్పాక వస్తాను." సుబ్రావ్ కంఠం కోపంగా వినిపించింది.

**"**మీ భర్తలంతా అదృష్టవంతులు. మీరు పోయాక మీకు స్వర్గంలో అప్సరసలు దొరుకుతారు. మాకు?" సుందరి నిష్ఠూరంగా చెప్పింది.

"కోతులు." సుబ్రావ్ నవ్వుతూ చెప్పాడు.

"ఇదన్యాయం. ఇక్కడా, అక్కడా మీకు అప్సరసలా? ఇక్కడా, అక్కడా మాకు కోతులా?" సుందరి అరిచింది.

**తనని** ఎవరో ముద్దు పెట్టుకుంటే సుబ్రావ్ అడిగాడు.

"ఎవరది?"

"అదేం ప్రశ్న? నేనే. నేను కాక మిమ్మల్ని ఇంకెవరు ముద్దు పెట్టుకుంటారు?" సుందరి అడిగింది.

"నా కళ్ళజోడు పగిలి పోయినప్పటి నించి నన్నెవరు ముద్దు పెట్టుకుంటున్నారో నాకు తెలీడం లేదు." సుబ్రావ్ చెప్పాడు.

**ఆ** రాత్రి వాళ్ళిద్దరూ భోజనం అయ్యాక... హాల్లో కూర్చుని ముచ్చటించుకుంటున్నారు. వారి టాపిక్ మరణం మీదకి మళ్ళింది.

సుబ్రావ్ తన భార్యని కోరాడు.

"ఒక వేళ నాకు పెద్ద జబ్బు చేసి హాస్పిటల్‌లో ఐసియులో రకరకాల యంత్రాల మీద నా ప్రాణాలు నిలబెట్టి, ఒంట్లో ట్యూబులు గుచ్చి రకరకాల ద్రవాలతో నన్ను బతికించాల్సిన సందర్భం వస్తే... అవన్నీ తొలగించి నేను హాయిగా చచ్చేలా చూడు."

వెంటనే సుందరి లేచి అతని వంక ఆలోచనగా చూసి కేబుల్ టివి కనెక్షన్‌ని, కంప్యూటర్ కనెక్షన్‌ని తీసేసి సెల్‌ఫోన్, ఐపాడ్‌లని తీసి బీరువాలో ఉంచి తాళం వేసి విస్కీ సీసాల్లోని విస్కీని పారబోసింది.

**సుబ్రావ్** తన సహస్ర చంద్ర దర్శన ఉత్సవానికి సుందరికి ముత్యాల హారం కొనాలని అనుకున్నాడు.

ఇద్దరూ రాయల్ గోల్డ్ మార్ట్‌కి వెళ్ళారు.

"ఇవి అసలు ముత్యాలేనా?" సుందరి అడిగింది.

"అవును!" సేల్స్‌మేన్ చెప్పాడు.

"వాటిని కొరికి చూడచ్చా? ఆ పరీక్ష నాకు తెలుసు." సుబ్రావ్ అడిగాడు.

"కొరకచ్చు కాని సహజమైన పళ్ళు ఉపయోగించాలి. కట్టుడు పళ్ళు పనికిరావు." సేల్స్ మేన్ చెప్పాడు.

**"మీ** వయసెంత?" ఓ జర్నలిస్ట్ సుందరిని ప్రశ్నించాడు.

"డభ్బై ఎనిమిది... ఇలాగే వందేళ్ళు జీవించాలని నా కోరిక." సుందరి చెప్పింది.

"అది తీరాలని ఆశిస్తున్నాను. మీ వయసు?" సుబ్రావ్‌ని ప్రశ్నించాడు.

"ఎనభై. నేను నూట మూడేళ్ళు జీవించాలని నా ఆశ."

"మీ ఆవిడ కన్నా ఏడాది ఎక్కువగా ఎందుకు జీవించాలని కోరుకుంటున్నారు?"

"ఓ ఏడాదైనా శాంతిగా జీవించాలని నాకు ఉండబట్టి." సుబ్రావ్ జవాబు చెప్పాడు.

**ఆ** రోజుకి సుందరి, సుబ్రావ్‌లకి పెళ్ళై అరవై ఏళ్ళైంది.

ఉదయం నిద్ర లేచాక సుబ్రావ్ సుందరితో చెప్పాడు.

"గుడ్ మార్నింగ్ ముత్తవ్వ! ఐ లవ్ యు."

"ఏమిటి అంటున్నారు? గట్టిగా చెప్పండి. నేను హియరింగ్ ఎయిడ్‌ని పెట్టుకోలేదు." సుందరి చెప్పింది.

"ఐ లవ్ యు అన్నాను."

"నేను కూడా మీరంటే అలసిపోయాను." సుందరి చెప్పింది.

**సుబ్రావ్** వైద్య పరీక్షల ఫలితాలని పరిశీలించాక డాక్టర్ చెప్పాడు.

"మీ గుండె ఆరోగ్యంగా లేదు... దానికి ఆపరేషన్ చేయాలి."

"ఐతే మా ఆవిడని ఎప్పుడు చేర్చుకుంటారు?" సుబ్రావ్ అడిగాడు.

"నన్నా? మీక్కదా ఆపరేషన్ చేయాల్సింది?" సుందరి ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"కాని నా గుండె నా దగ్గర లేదు. దాన్ని ఎప్పుడో నీకు ఇచ్చేసాను." సుబ్రావ్ చెప్పాడు.



**సుందరి** ఐసియులో ఉంది.

దుఃఖాన్ని ఆపుకోలేని సుబ్రావ్‌తో డాక్టర్ చెప్పాడు.

"విచారించకండి. ఆమె మందులకి రియాక్ట్ కావడం లేదు. ఐనా మేం విశ్వప్రయత్నం చేస్తున్నాం. ఆమె కోమాలో ఉంది."

"డాక్టర్! దయచేసి నా భార్యని రక్షించండి. ఆమె వయసు ఎనభై ఏడు మాత్రమే. ఇంత చిన్న వయసులో మా సుందరికి నూరేళ్ళు నిండటం నేను భరించలేను."

అద్భుతంగా సుబ్బులు చేయి స్వల్పంగా కదిలింది. ఆమె పెదవులు కూడా.

"నాకు ఎనభై ఏడు కాదు. ఎనభై ఆరే..." ఆ మాటలకి కోమాలోంచి బయటకి వచ్చిన సుందరి చెప్పింది.

**"సారీ!** మీ ఆవిడ ఇంకో ఐదు గంటలు మించి బతికేలా లేదు." డాక్టర్ చెప్పాడు.


"ఫర్వాలేదు డాక్టర్!... అరవై ఏళ్ళుగా భరించాను. ఐదు గంటలు భరించలేనా?" సుబ్రావ్ జవాబు చెప్పాడు.

**స్మశానంలో** సుబ్రావ్ క్లర్క్‌ని వైఫై పాస్‌వర్డ్ అడిగాడు.

"ప్లీజ్. రెస్పెక్ట్ యువర్ వైఫ్." అతను కోపంగా చెప్పాడు.

"థాంక్స్. అన్నీ స్మాల్ లెటర్సేనా?" సుబ్రావ్ అడిగాడు.

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




**"నా** వయసు ఎనభై తొమ్మిది. నాకు ఐదు కోట్ల రూపాయల ఆస్తి ఉంది. ఈ వివరాలతో నన్నో పాతికేళ్ళ అమ్మాయి పెళ్ళి చేసుకునే అవకాశం ఉందా?" సుబ్రావ్ అడిగాడు.

"మీ వయసు తొంభై తొమ్మిది అని చెప్తే ఆ అవకాశాలు పెరుగుతాయి." అతను చెప్పాడు.

**సుబ్రావ్** యమదూతని అడిగాడు.

"ఇది నరకమా?"

"అవును."

"నేను మా ఆవిడకి ఓ సారి ఫోన్ చేసుకో వచ్చా? ఎంతవుతుంది?"

"చేసుకోవచ్చు. స్థానిక కాల్స్ అన్నీ ఉచితం." యమదూత చెప్పాడు.

**సుబ్రావ్‌ని** నరకంలోంచి తీసుకెళ్తూ యమభటులు చెప్పారు.

"నువ్వు చేసిన కొద్ది పాపం నరక బాధలు చూడటం వల్ల పోతాయి."

ఓ చోట విశాలమైన గుండిగలో మరిగే నూనెలోని భారీ శరీరం గల రావణాసురుడు సుబ్రావ్‌ని చూసి అడిగాడు.

"ఏరా సుబ్రావ్! నువ్వు దసరాకి నా విగ్రహానికి నిప్పు పెట్టి దేనికి తగలెట్టావు? నేనేమైనా నీ భార్యని కిడ్నాప్ చేసానా?"

"కాదు! చెయ్యలేదనే." సుబ్రావ్ జవాబు చెప్పాడు.

**"ఈ** రోజు చచ్చిన వారికి విన్నపం. మీ భార్యల మీద మీకు ఆధిక్యత ఉంటే మొదటి క్యూలో నిలబడండి. ఒక వేళ మీ భార్యకే మీ మీద ఆధిక్యత ఉంటే మీరు రెండో క్యూలో నిలబడండి." స్వర్గంలోని దేవదూత గట్టిగా చెప్పాడు.

రెండో క్యూలో మాత్రమే నిలబడ్డ సుబ్రావ్ దగ్గరకి వచ్చి దేవదూత అడిగింది.

"సార్ చెప్పింది నీకు అర్థమైనట్లు లేదు. నీ భార్య నీ మాట వింటుందా?"

"లేదు!... కాని నా భార్యే నన్ను ఇక్కడ నించోమని చెప్పింది." సుబ్రావ్ వివరించాడు.

**కాశీలో** తండ్రి అస్థికలు కలిపాక ఢిల్లీరావుకి

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్



అక్కడ తనకి ఇష్టమైనది వదిలితే పుణ్యం అని తెలిసి తన భార్య తింగరికి చెప్పకుండా హైద్రాబాద్ రైలు ఎక్కేసాడు.

**సుబ్రావ్** మరణానంతరం ఆయన డైరీలో రాసుకున్న దీన్ని మనవలు చదివారు.

సుఖమయ వైవాహిక జీవితం గురించి భర్తగా నేను అర్థం చేసుకున్న టాప్ టెన్ విషయాలు....

1.
2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.

**2036లో** ఢిల్లీరావ్‌ని అతని కొడుకు అడిగాడు.

"నాన్నా, అమ్మని నువ్వు మొదటిసారి ఎక్కడ చూసావు? మీ పెళ్ళి ఎప్పుడైంది?"

"2016నవంబర్ 13న మీ అమ్మని మొదటిసారి ఎస్ బి ఐ ఏటిఎం క్యూలో చూసాను.

ఐదారు గంటలు మాట్లాడుకున్నాం. తర్వాత మా అదృష్టం కొద్దీ అదే ఏటిఎం క్యూ మూడు కిలో మీటర్ల దూరంలో మా పెళ్ళయ్యే కళ్యాణ మండపం దాకా వచ్చింది. అక్కడ మా పెళ్ళైంది. ఐతే ముహూర్తం టైంకి ఆశీర్వదించడానికి ఒక్కరూ లేరు." ఢిల్లీరావ్ జవాబు చెప్పాడు.

"ఏం?"

"సరిగ్గా ఆ టైంలో ఏటిఎంలో కేష్ నింపారు." ఢిల్లీరావ్ వివరించాడు.

**పెళ్ళికి మునుపు...**

అబ్బాయి: అందుకోసం ఇంక నేను వేచి ఉండలేను.

అమ్మాయి: ఐతే నన్ను వెళ్ళమంటావా?"

అబ్బాయి: లేదు. నాకసలా ఆలోచనే లేదు.

అమ్మాయి: నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?

అబ్బాయి : ష్యూర్. ఎప్పుడు ప్రేమించలేదు?

అమ్మాయి : నువ్వెప్పుడైనా ఇంకో అమ్మాయిని ప్రేమించావా?

అబ్బాయి : లేదు. అసలా ప్రశ్న నన్నెందుకు అడుగుతున్నావు?

అమ్మాయి : నన్ను ముద్దు పెట్టుకుంటావా?

అబ్బాయి : అందుకు నాకు వచ్చే ఏ అవకాశం జారవిడుచుకోను.

అమ్మాయి : నన్ను కొడతావా?

అబ్బాయి : లేదు. నీకు పిచ్చా?

అమ్మాయి : నిన్ను నేను నమ్మచ్చా?

అబ్బాయి : ఎస్.


అమ్మాయి : డార్లింగ్.

**పెళ్ళయ్యాక (కింది నించి పైకి చదవండి)**

**ఈ నవల ప్రజా ప్రయోజనార్థం జారీ చేయబడింది.**

**కథ ముగిసింది!**

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్





RISING SUN
News Agency
Prop: M.Panduranga Rao
M.Bhaghiraht Raj



అన్ని రకాల వార, పక్ష, మాస పత్రికలు హోల్‌సేల్ ధరలకే లభించును.
మరియు ఆంధ్ర, తెలంగాణాలోని అన్ని జిల్లాలకు పత్రికలు మార్కెటింగ్ చేయబడును
5-4-778/1, కట్టలమండి, జి.పుల్లారెడ్డి స్వీట్స్ ఎదురుగా, అబిడ్స్, హైదరాబాద్-500 001
సెల్ 9666680857. ఈమెయిల్: pandurangmedi@gmail.com

# అన్యోన్యం

డా॥ చివుకుల పద్మజ,
9949979660



**1000 రూపాయలు బహుమతి పొందిన కథ**

**"ఇదిగో!... ఇప్పటికైనా వంట ముగిస్తావా లేదా?... 'నాంచారమ్మ కథ' సీరియల్లోలాగా చీకటి పడ్డాక కానీ ఇంత కూడు పెట్టవు కదా!!"**

**"రోజూ ఏమన్నా రాత్రికి పెడుతున్నానా? మీకోసం నోము నోచి కదూ ఇవ్వాళ ఇట్లా అలస్యమైందీ! అయినా మీలాంటి తిండిపోతుకి కట్టపెట్టి నా గొంతు కోశాడు మా నాన్న, మన టి.వి. లో వచ్చే 'ఆడపిల్ల' సీరియల్ లోకి మల్లేనే."**

"అబ్బో! మీ నాన్న ఒక అబద్ధాల పుట్ట. మా అమ్మాయికి వంట అద్భుతంగా వచ్చు అని అంటకట్టాడు నాకు. 'అత్తాకోడలు' సీరియల్ లో లాగ మా అమ్మ...అదేనే నీ అత్తగారు...నీకు అంతో ఇంతో వంట నేర్పబట్టి సరిపోయింది కానీ...."

"అయ్యో చోద్యం! అదే సీరియల్లో ఆ కోడలు నెట్టుకొచ్చినట్లే నెట్టుకొచ్చా మీ అమ్మతో. అది కనపళ్ళా మీకు?... నేర్పుతున్నాననే వంకతో నలభై అన్నా మొట్టికాయలు మొట్టేది రోజూ!"


"ఆట్టే వాగకు. మీ నాన్నకు తోడు పోయిందే నీ చెల్లెలు. 'అప్పెగ్గొడతా' అనే సీరియల్‌లో విలన్ లాగా! నా దగ్గర లక్ష రూపాయలు తీసుకొని తిరిగిచ్చిందా ఇప్పటిదాకా?"

"ఆహా! మా చెల్లెలు లక్ష ఇవ్వాలేం పాపం? మన చిన్నవాడు ఇంజనీరింగ్ అంతా వాళ్లింట్లోనే ఉండి చదవలేదా? పైసా ఇచ్చారా తమరు? 'పిన్ని' సీరియల్ లో లాగ ఎంత బాగా చూసుకుందో వాడిని. అయినా మీ తోబుట్టువులు మా అక్క సాటి రారు... తల్లి తర్వాత తల్లి లాగా మమ్మల్ని ఎంత బాగా పెంచిందో... గంగమ్మకూ, యమునమ్మకూ తోడెవరమ్మా!...మమతల గోదావరి మా అక్కేనమ్మా!..."

ఆ 'అక్క' సీరియల్ టైటిల్ సాంగ్ పాడకు. ఆ పేర్లంటేనే నాకు మంట. మన పెళ్లి కాక ముందు గంగ, యమున పేరుగల అక్కాచెల్లెళ్లు మా ఇంట్లో పని చేసి మా అమ్మ గొలుసు కొట్టేశారు."

"వాళ్ళ పిచ్చి గానీ, అది చిలకలపూడి బంగారం అయ్యుంటుంది. ఆ చిలకలపూడి బంగారమే పెట్టారు నాకు పెళ్ళిలో మహగొప్పగా. 'అత్తో అత్తమ్మ కోడలో' సీరియల్‌లో కొత్త కోడలికి ఎంత మంచి బంగారం పెడతారో తెల్సుగా!"

"అబ్బో! నీకదే ఎక్కువ. మీ తమ్ముడు మాత్రం, కాశీయాత్రలో బెల్లం నోట్లో పెట్టమంటే ఇట్లా నోటికి ఆనించి అట్లా తీసేశాడు. చిన్న ముక్క



కూడా కొరకలా నేను. పీనాసి వెధవ. తర్వాత ఆ బెల్లం ముక్క తీసుకుపోయి పులుసులో వేశాట్ట. 'పిసినారి పిచ్చయ్య' సీరియల్‌లోలా."

"అది సరేలే! ఏమిటీ... చిక్కుడుకాయ కూర చేస్తున్నావా? కాస్త విత్తనాలు బాగా వెయ్యి. 'చిక్కులు తీరును చిక్కుళ్ళతో' సీరియల్లో ఆ కోడలు కావాలనే అన్నీ తొక్కులు మాత్రమే వండి పెడుతుంది అత్తగారికి."

"ఆ...నాకెక్కడ తీరతాయి చిక్కులు. 'బలిపీఠం'లో భాగ్యలక్ష్మి బతుకైపోయింది నాది".

"ఏం! ఏమంత కష్టం వచ్చిందీ?... బంగారమంటి ముగ్గురు పిల్లల్నిస్తిని కదే...'కన్నతండ్రి' సీరియల్లోలాగా."


"మరే! మహా ఇచ్చారు. అందుకే 'అమెరికా అమ్మాయి' సీరియల్లో మాదిరి తెల్లపిల్లను కట్టుకొచ్చి చూపించాడు మీ పెద్దకొడుకు మరి."

"నోర్ముయ్! అసలు పిల్లల్ని పెంచడం నీకు చేతగాలా. 'అసమర్థులు' సీరియల్లో తల్లి క్యారక్టర్ నీది."

"మరే! నాకే చేత గాలేదు. మీరు తెచ్చే ఆ కాస్తంత జీతంలో పిల్లల్ని పెంచి ఇంత పెద్ద చేశా... 'నాలుగురాళ్లు' సీరియల్ నన్ను చూసే తీసుంటారు."

"నేను ఏం సంపాదించలేదే? నీ ఒంటి మీది బంగారం ఎక్కడిదే? 'పట్టిందల్లా బంగారం'లో లాగా ఆకాశంలోంచి ఏమన్నా ఊడిపడిందా

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




లేకపోతే నీ పుట్టింటి సొమ్మేమన్నానా?"

"ఎకసెక్కాలకేం తక్కువ లేదు. ఇంత చాకిరీ చేస్తున్నాను, పనిలో ఒక్క చెయ్యన్నా వేస్తారూ? 'ఒకరికొకరు', 'పుట్టింటి ఆస్తి' సీరియల్సులో భార్యాభర్తలు ఎంచక్కా కలిసి మెలిసి అన్యోన్యంగా పనులు చేసుకుంటుంటారు."

"పూరిఖే కుయ్యకే! 'పుట్టింటి ఆస్తి' సీరియల్ లో పెళ్ళాం అంత ఆస్తి తెచ్చింది కాబట్టే మొగుడు అంత హెల్పు చేసిపెడతాడు. ఆడంగి వెధవ."

"ఆ మాట అనవాకండి. మీ చెల్లెలి మొగుడు ఆడంగి వెధవ కాబట్టే అదట్లా ఆడిస్తుంది అచ్చంగా 'చెల్లెలి కాపురం' సీరియల్లో లాగానే."

"ఉస్!!!"

"వంటయింది. ఇహ లేవండి భోజనానికి. 'పతివ్రత' సీరియల్ నాకు ఆదర్శం కదూ."

"అబ్బబ్బ! మాటకు మాట చెప్తావు కానీ, నీ చేతిలో అమృతం వుందే...'అరిటాకులో వడ్డిస్తా' సీరియల్లో అనసూయలాగా."

"ఏదో మీ అభిమానం. 'భార్యాభర్తలు' సీరియల్లో మంచి భర్తలాంటి వారు మీరు దొరికారు కాబట్టి ఇన్నేళ్లు కాపురం చేయగలిగా."

"అంత లేదు లేవే... 'సరిగంగ స్నానాలు' సీరియల్లో ఇద్దరూ కల్సి ఈత కొట్టినట్లు, మనం సరికంచ భోజనాలు తిందాం రా. ఇంద! నోరు తెరు...ముద్ద పట్టు."

"రోజురోజుకి కుర్రవాళ్ళయిపోతున్నారు. భోజనం కానివ్వండి త్వరగా... అవతల 'ముగింపు' సీరియల్ కి ముగింపు ఎప్పుడో ఇవ్వాళ చెప్తామన్నారు... చూద్దాం!"

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్






# టీవీ సీరియళ్ళు చూదము రారండి

యు. విజయశేఖర రెడ్డి
9959736475



**1000 రూపాయలు బహుమతి పొందిన కథ**

**"సీతాలు చూస్తే ఇంకా రాలేదు... టీవీ ముందు నుంచి కదిలితే సీరియల్ మిస్సవుతాను" అంది కాంతం, భర్త సుందరంతో.**

"నీ చాదస్తం పాడుగాను ప్రకటనలు వచ్చినప్పుడు పక్కకు జరగడానికేమొచ్చిందే?" అన్నాడు చికాకు పడుతూ సుందరం.

"భలే చెప్పారులెండీ... ప్రకటనలలో మా లేడీస్ రకరకాల చీరలు నగలతో వస్తారు. కొనే సత్తా మనకు లేదు... కనీసం కంటితో చూసైన మురిసిపోనియ్యండి" అని బదులిచ్చింది.

బుర్ర గోక్కోడం తప్ప ఏమీ అనలేక పోయాడు పాపం సుందరం.

దగ్గరకు వేసిన తలుపును మెల్లగా తోసుకుని...చేతికి డిస్పోసబుల్ గ్లౌసులు, మూతికి మాస్క్‌తో బిరబిరమని వచ్చింది సీతాలు.

"ఏమే సీతాలు! ఈరోజు ఇంత ఆలస్యం అయ్యింది?" అంది కాంతం.

"మన అపార్ట్‌మెంట్లో మొదటి ఫ్లోర్లో పని మొదలు పెట్టాను...టీవీలో సీరియల్ మధ్యలో ప్రకటనలు వస్తుంటే ఇలా వచ్చాను. అదే సీరియల్ మీరు చూస్తారు కదా ప్రకటన అయ్యేలోగా ఆ సీరియల్ మీ ఇంట్లో చూస్తాను వాళ్ళకు తరువాత వెళతాను." అని మూలన ఉన్న చీపురు తీసుకుంది సీతాలు.

రెండు గదులు చిమ్మేలోగా ప్రకటనలు ఆగిపోయి సీరియల్ మొదలయ్యింది. టీవీ ముందు నేల మీద చతికిల బడింది సీతాలు.

అదేంటి సీతాలు ఇంట్లో పనులు చేయకుండా అలా కూర్చుందని సందేహిస్తున్నారా?... ఆ కాలనీ అపార్ట్‌మెంట్లలో పనిచేసే మని మనుషులంతా ఒక సంఘం ఏర్పాటు చేసుకున్నారు. పనుల వత్తిడిలో పడి సీరియళ్లు చూడడం కుదరడం లేదని ఒక్కొక్కరు కొన్ని ఫ్లాట్లను ఎన్నుకున్నారు. వారి డిమాండ్లను చెప్పారు, వాటికి ఇష్టమైతేనే పనిలో చేరుతారు. డిమాండ్లలో ఒక భాగం సీరియళ్లు చూస్తూ పనులు చేయడం. దానికి కాంతం కూడా ఒప్పుకోక తప్పింది కాదు.

సీరియల్ ప్రకటనలు మొదలవ్వగానే మళ్ళీ చీపురు అందుకుంది సీతాలు.



ఇంకో గది చిమ్మేసి గబగబా సగం బకెట్లో నీళ్ళు నింపుకుని కాస్త ఫీనాయిల్ వేసుకుని ఇల్లు తుడిచే కర్రను తీసుకుని ముందుగా హాలులోకి వచ్చింది.

ఈలోగా సీరియల్ మొదలయ్యింది.

గది కాస్త తుడిచేసరికి సీరియల్ అయిపోయింది. రేపు వచ్చే సీన్లు చూపిస్తున్నారు.


దాని తరువాత ఇంకో సీరియల్ మొదలయ్యింది.

"అమ్మగారు! 'చింత చెట్టు కింద చిన్నోడు, వేప చెట్టు కింద వెర్రోడు,మల్లె చెట్టు కింద మల్లిగాడు' అరే టీవీ, భయంకర్ టీవీలలో ఈ సీరియళ్ళు బాగానే ఉంటున్నాయి. మన కోసం టీవీలో 'పెళ్లాం పళ్లికిళిస్తే' సీరియల్ యమగుంటది అమ్మగారు!... నా సామిరంగ వాడు తాగి వచ్చి కొడుతుంటే పెళ్లాం పళ్లికిలించడం మరే ఆడదానికీ రాదంటే రాదు" అంది సీతాలు. అయ్యగారు!... సీరియల్లో ఆ ఆడ కూతురు ఏడుస్తుంటే నాకూ ఏడుపొస్తోంది... వాళ్లు ఎలా ఏడుస్తారు?!!" అంది సీతాలు సుందరంతో.

"వాళ్లు ఏడుపు సీన్లలో నటించేముందు వారితో ఉల్లిపాయలు కోయిస్తారు... దానితో కన్నీళ్లు బొటబొటా రాలతాయి..." అన్నాడు సుందరం.

"మీకేం దేనికదే చెబుతారు. సీతాలు నిజమే

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




అనుకుంటుంది" అంది కాంతం.

సీతాలు ఆరవ తరగతి వరకు చదువుకుంది అన్నమాటే కానీ మహా తెలివిగలది ఒకసారి ఆ కాలనీలో ఒకరింట్లో టీవీ సీరియల్ షూటింగ్ జరుగుతోంది. తన స్నేహితురాలు ఆ ఇంట్లో పని చేస్తుండడం వల్ల సీతాలుకు షూటింగ్ చూసే అవకాశం వచ్చింది. ఒక స్త్రీ చనిపోయే సీను తీస్తున్నారు. ఆ స్త్రీ చివరి క్షణాలలో ఉంది... షూటింగ్ స్టార్ట్ చెప్పాడు దర్శకుడు, కెమెరా రన్ అవుతోంది.

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




మధ్యలో సీతాలు కట్ అని అరిచింది. అక్కడివారు బిత్తరపోయారు.

"ఎవరమ్మా నువ్వు?... కట్ అంటున్నావు డైరెక్టర్ నువ్వా? నేనా?..." అన్నాడు చాలా కోపంగా.

"కోపగించుకోకండీ సార్! ఈ గదిలో క్యాలండర్ 2016 సంవత్సరంది పెట్టారు... చనిపోయే స్త్రీ అంటే మంచంలో పడుకున్న ఆమె మెడ వరకు కప్పిన దుప్పటి అంచుపైన అది తయారు చేసిన కంపెనీ పేరుతో పాటు సంవత్సరం 2020 అని ఉంది... ఇది తప్పు కాదా?" అంది సీతాలు.

డైరెక్టర్ "వావ్!..." అని చప్పట్లు కొట్టగానే అక్కడి వారు కూడా చప్పట్లు కొట్టారు.

"చూడు అసిస్టెంట్ డైరెక్టర్! ఆమెకున్న పాటి పరిజ్ఞానం నీకు లేక పోయే!" అని తిట్టి

"అమ్మా! కెమెరా షాట్ ఎక్కువకాకుండా చేసినందుకు నీకు ధన్యవాదాలు" అని చెప్పి



"ఆ దుప్పటిని మార్చండి" అన్నాడు.

"అవసరం లేదు సార్!" అని ఆ దుప్పటి పైన ఉన్న 2020ని కనపడకుండా కాస్త లోపలికి మడిచింది సీతాలు.

మళ్ళీ అందరూ చప్పట్లు కొట్టారు.

"నువ్వు ఏం చేస్తుంటావమ్మా?" అన్నారు డైరెక్టర్.

"నేను పనిమనిషినండీ!" అంది కాస్త సిగ్గు పడుతూ సీతాలు.

"మరి ఇవన్నీ ఎలా గమనించావు?..." అన్నాడు డైరెక్టర్.

"రోజు టీవీ సీరియళ్ళు చూస్తుంటానండీ... అలా చూస్తున్నప్పుడు కొన్ని తప్పులుంటే మా వాళ్ళకు చెబుతుంటాను!" అంది.

"నువ్వు సీరియల్స్ చూడడం వల్ల మాకు ఈ రోజు లాభం కలిగింది" అని మెచ్చుకుని... వెయ్యి రూపాయలు ఇచ్చాడు డైరెక్టర్.

సీతాలు సంతోషంగా తీసుకుని–

"ధన్యవాదాలు సార్!" అంది.

ఒక రోజు కాంతం ఇంట్లో సీరియల్ వస్తోంది.

అది చూస్తూ పని చేస్తోంది సీతాలు.

అందులో 'సన్యాసి సన్యాసి రాసుకుంటే బూడిద రాలుతుంది' అనే సామెత వాడారు.

ప్రకటనలు వచ్చేప్పుడు "అమ్మగారు, అయ్యగారు! బాగా వినండి...'పనిమనిషి పనిమనిషి రాసుకున్నా బూడిద రాలుతుంది' ఎలాగుంది నా కొత్త సామెత" అంది.

"టీవీ సీరియళ్ళు నీకు బాగా వంటబట్టాయి. నిన్న ఆ డైరెక్టర్ మెచ్చుకుని వెయ్యి రూపాయలు ఇచ్చాక నీలో హుషారు మరీ ఎక్కువయ్యింది." అంది కాంతం.

"ఏముంది కొన్నాళ్లు పోతే సీతాలే కథలు వ్రాసి టీవీ చాన్నాళ్ళకు ఇస్తుంది" అన్నాడు సుందరం.

"అంతా మీ అభిమానం అయ్యగారు! మీరు సాయం చేస్తే ఒక కథ చెబుతాను వ్రాసి పెట్టండి" అంది సీతాలు.

"ఎందుకూ!? ఈ కరోనా పుణ్యమా అని నా ఆఫీసు పనులు ఇంటినుంచే జరుగుతున్నాయి... నీకు చదువుతోపాటు ఎలా వ్రాయలో నేర్పిస్తాను." అన్నాడు సుందరం.

"తప్పకుండా నేర్చుకుంటాను అయ్యగారు" అని ఎగిరి గంతేసినంత పని చేసింది.

సీతాలు వెళ్ళాక కాంతం, సుందరం పిచ్చాపాటి మాట్లాడుకుంటూ–

"చూసారా! టీవి సీరియళ్ళు చూడడం వల్ల లాభాలు ఉన్నాయని మన సీతాలు నిరూపించింది!" అంది కాంతం.

"మరి నువ్వు కూడా ఏదో ఒకటి సాధించు!" అన్నాడు సుందరం.


"ఊ.. అలాగైతే నేను టీవీ సీరియళ్ళు చూడడం మానేస్తాను!" అంది కాంతం.

"కాంతం... శాంతం!... నువ్వు ఆ పని మాత్రం చేయమాకు అవి మానేస్తే నా బుర్ర కాస్తా పనిచేయకుండా పోతుంది!" అన్నాడు సుందరం.


"ఆc!...అలా రండి దారికి!! సీరియళ్ళు అంటేనే స్త్రీలు... స్త్రీలు అంటేనే సీరియళ్ళు ఖబర్దార్" అంది కాంతం.

"అంతేగా...అంతేగా.." అన్నాడు


## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్






## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




# కార్టూన్ ఫీచర్స్


కింకా రావణం
బ్నాచి..
వీడు నన్ను డాక్టర్ అనుకుంటున్నాడు...!
డాక్టరు గారూ.. నిన్ననే కదా జాయినయింది అప్పుడే డిశ్చార్జా?!
కోవిడ్ వార్డు


అదన్నమాట!
SARMA
ఈ సీరియల్‌కి మీరే డైరెక్టర్ కదా! ముప్పై ఎపిసోడ్ల నుండీ ఆ సత్యభామని చంపడానికి అత్తగారు ట్రై చేస్తోంది. ఇంకా ఎన్ని ఎపిసోడ్లు పడుతుందో చెబ్దురూ! ప్లీజ్!!
SARMA
అలా చెప్పలేం. ఏ రోజు ఏ ఎపిసోడ్ ఎలా తీస్తామో మాకే తెలీదు!


రాజాధిరాజ రాజమార్తాండు
ఒక తిక్కరాజు...
ఒక బక్క మంత్రి కథ
రామకృష్ణ
ఒళ్ళు చెయ్యడం కాదు మంత్రీ...
చలికి కోటు వేసా...
రామకృష్ణ



మూగజీవుల లబోదిబోలు


ఏంటి బావ! ఈ బడాయి
మన వాళ్ళు చూస్తే నవ్విపోతారు.
వనజశ్రీ


ఇంకెప్పుడు కుట్టను ప్లీజ్.. తిట్టకండి ఆంటి..

# భలే ఇల్లాలు!!

ప్రసాద్ కాజ
8686577793



**1000 రూపాయలు బహుమతి పొందిన కథ**

**ఉదయం 9 గంటలకు మేము మారబోయే కొత్త ఇంటికి క్యాబ్‌లో వచ్చేసాము.**

**మా వెనుకనే సామాన్లు తీసుకుని ప్యాకర్స్ అండ్ మూవర్స్ వచ్చేరు. ఇంటికి రాగానే ముందుగా నేను తిరిగి తల స్నానం చేసి, దుస్తులు మార్చుకుని, వంటగదిలోకి వచ్చేసరికి ట్రాన్స్‌పోర్ట్ వాళ్ళు వంటగదిలో ఎక్కడి సామాన్లు అక్కడ సర్దేసి, మిగతా గదుల్లో సామాన్లు సర్దే కార్యక్రమంలో నిమగ్నమైపోయారు.**

నేను కుంపటి రాజేసి, పాలు పొంగించి అందులో చెక్కిన బెల్లం, బియ్యం, ఏలకులు వేసి - అన్నం పరమాన్నం చేసి, దేవుడికి నైవేద్యం పెట్టి, నా మొదటి కార్యక్రమం పూర్తి చేసాను.

ట్రాన్స్‌పోర్ట్ వాళ్ళు 11 గంటలు అయేలోపు ఎక్కడి సామాన్లు అక్కడ నీట్‌గా సర్దేసి వెళ్ళిపోయారు.

ఈలోపు మావారు హోటల్‌నుంచి టిఫిన్స్ తేవడం, అవి ఆరగించడం పూర్తి చేసాము. అది అయ్యాక-మా పిల్లలు ఇద్దరినీ తీసుకుని పక్క వాటాలో వుంటున్న ఇంటివాళ్ళ వాటాకి వెళ్లాను.

మాకు ఇద్దరు పిల్లలు పాపకి ఎనిమిది ఏళ్ళు, బాబుకి ఐదు ఏళ్ళు.

ఇంటావిడ మమ్మల్ని కూర్చోమని చెప్పింది.

ఇంటావిడ సాక్షాత్తు పార్వతీదేవి లాగానే నిండుగా కనిపించింది. చాలా ప్రశాంతమైన వదనం.

మా అలికిడికి వంటగదిలో వున్న వారి కోడలు మా దగ్గరికి వచ్చింది పమిటచెంగుతో కన్నీరు తుడుచుకుంటూ.

అది నా చూపును దాటిపోలేదు... మా పరిచయ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.

'ఇదేమిటి కోడలు కన్నీరు తడుచుకుంటూ వచ్చింది... అత్తారింట్లో ఏమైనా ఇబ్బంది పడుతోందా?!...' అనిపించింది.

అడిగితే బాగోదు అని వూరుకున్నాను.

మేము కూర్చున్న హాలుని పరిశీలనగా చూస్తున్నప్పుడు - వాళ్ళ హాలుకి... మా హాలుకి మధ్య వున్న గోడకి ఓ పెద్ద కిటికీ!... గడియ పెట్టి వుంది.



"ఇదేమిటండీ! ఇక్కడ కిటికీ పెట్టించారు?' అని ఇంటావిడను అడిగాను.

"ఇంతకుముందు మీకు ఇచ్చిన వాటాలో మా అమ్మాయి కుటుంబం వుండేది. అందుకే అక్కడ కిటికీ పెట్టించాము... మాకు ఖాళీ దొరికినప్పుడు అక్కడే కుర్చీలు వేసుకుని, కబుర్లు చెప్పుకునేవాళ్లం. వాళ్ళు ట్రాన్స్‌ఫర్ మీద విజయవాడకి వెళ్లాక...ఆ కిటికీ తలుపుకి తాళం వేసాము."

ఆ తర్వాత మా వాటాకి నేను వచ్చేసి... వంట కార్యక్రమంలో పడ్డాను.


మధ్యాహ్నం భోజన కార్యక్రమాలు పూర్తి అయ్యాక - ఇంటి సామాను అటూ ఇటూ కొంత ప్లేస్ మార్పులు చేసి 3గంటలకి అందరం కాసేపు రెస్ట్‌గా పడుకున్నాం!... సాయంత్రం 5గంటలకు అందరం నిద్ర లేచాము. నాకూ, మా వారికి కాఫీ, పిల్లలకి పాలు కలిపి ఇచ్చాను.

ఏడుగంటలు దాటాక నెమ్మదిగా వంట కార్యక్రమంలో పడ్డాను. ఏదో పని మీద హాలు లో వున్న ఫ్రిజ్ దగ్గరికి వచ్చాను.

అప్పుడు వినిపించాయి ఫ్రిజ్ పక్కనే వున్న కిటికీ దగ్గరనుంచి ఇంటావిడ అరుపులు.

"ఏమే!... ఇంకా కూరలు తరుగుతూ కూర్చు న్నావా?... రోజూ ఎనిమిది గంటలలోపు నాకు భోజనం రెడీగా వుండాలని నీకు తెలుసు కదా!!

## 500 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్




వంట ఎప్పటికి అవుతుంది?" అని అత్తగారి గద్దింపు.

"లేదు అత్తయ్యగారు!... ఎప్పటిలా మీకు ఎనిమిది గంటలలోపు వంట చేసి పెడతాను." అంటూ భయకంపిత స్వరంతో కోడలుపిల్ల వేడికోలు.

"లేదే! కర్రతో నిన్ను బాదితే గానీ నువ్వు క్రమశిక్షణలోకి రావు!!" అంటూ అత్తగారు.

తర్వాత గిన్నెలు అవీ... క్రింద పడుతున్న చప్పుళ్ళు, కోడలు ఆర్తనాదాలు.

"ఏమిటీ?... ఎంతో ప్రశాంతంగా కనిపించే ఇంటావిడలో ఇంత పైశాచిక స్వభావం దాక్కొని వుందా?"

ఇక క్షణం ఆలస్యం చేయకుండా...


"ఏవండీ! త్వరగా నాతో రండి. ఇంటావిడ వాళ్ళ కోడల్ని చావకొడుతున్నారు" అని కేకేసి, ప్రక్కింటికి పరుగు తీసి... కాలింగ్‌బెల్ కొట్టి, తలుపులు దబదబా కొట్టాను.


ఇంటావిడ తలుపులు తీసి, నన్ను చూసి-

"ఏమ్మా! ఏమైనా కావాలా?" అని చిరు నవ్వుతో అడిగారు.

"ఆహా! ఏమి ఈవిడ నటనాచాతుర్యం!! ఇప్పటిదాకా కోడల్ని చావగొట్టి, ఇంతలోనే నన్ను చూసి నవ్వులు చిందిస్తోంది!!" అని మనసులో అనుకుని -

"ఏవండీ! మీరు పెద్దవారు, అన్ని తెలిసిన వారు చిన్న చిన్న విషయాలకే మీరు మీ కోడల్ని రాచి, రంపాన పెట్టడం భావ్యమా?" అని



ఉద్రేకంగా అడిగాను.

ఈలోపు మావారు, పిల్లలు కూడా నా వెనుకే వచ్చి, నా మాటలు విని, ఆశ్చర్యంగా నావంక చూడసాగారు.

ఇంటావిడ క్షణకాలం నా మాటలకు విస్తు బోయి–

"లోపలికి రండి!" అని మమ్మల్ని పిలిచి, తను లోపలికి నడిచింది... నవ్వుతూ.

మేము లోపలికి వచ్చేసరికి కోడలు వంట గది నుంచి హాలులోకి నవ్వుతూ వచ్చింది. లోపలికి వచ్చాక అత్తగారు టీవీ రిమోట్‌ని తీసుకుని టీవీ సౌండ్‌ని ఆన్ చేసారు.

తిరిగి అప్పుడు వినిపించాయి.

అత్తగారి అరుపులు... కోడలు వేడికోలు. అప్పుడు నా చూపులు టీవీపై, టీవీలో వస్తున్న సీరియల్‌పై పడింది. నాకు విషయం అవగత మైంది. విషయమేమిటో అర్థంకాక చూస్తున్న మా వారివంక, తన కోడలు వంక ఇంటావిడ చూస్తూ... నాకు వచ్చిన అనుమానాన్ని వారికి వివరించారు.

వాళ్ళకి విషయం అర్థం కావడంతో...

చిరునవ్వులు చిందించడంతో... నేను సిగ్గు పడుతూ తల దించుకున్నాను.

ఇంటావిడ నాతో "అలా నువ్వు తల దించు కోనక్కరలేదు తల్లీ! ఈ రోజుల్లో ప్రతి ఒక్కళ్ళూ తమ కుటుంబం వరకే ఓ పరిధి గీసుకుని ఇరుగూ పొరుగున జరిగే ఇబ్బందికరమైన సంఘటనలోకి ఏమాత్రం పట్టించుకోవడం లేదు... నువ్వు మాత్రం స్పందించి ఈ విషయా లపై ఆరా తీయడం బహుళ ప్రశంసనీయం!" అంటూ మెచ్చుకోలుగా చూసారు.

అప్పుడు నాకో చిన్న అనుమానం వచ్చి, కోడలువంక చూస్తూ– "ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు మీరు కన్నీరు తుడుచుకుంటూ వచ్చారేమిటి?" అని అడిగాను.


దానికి కోడలు నవ్వుతూ–

"నేను అప్పుడు ఉల్లిపాయలు తరుగుతూ వచ్చానండీ..." అన్నారు.

ఆ మాటలకు అందరూ చిరునవ్వులు చిందిస్తూ వుంటే... నేను సిగ్గుతో మళ్లీ తల దించుకున్నాను.

# సీరియళ్ళ సిత్రాలు






# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## బతుకు జీవుడా

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు–**

“మధు ఒక గొప్ప లాయరు.

అతను చాలా సమావేశాల్లో, క్లిష్టమైన కేసుల పరిష్కారం గురించీ,వాదనలో ఉండాల్సిన మెలకువలూ, ఎలాంటి ప్రశ్నలు వేస్తే ఎలాంటి సమాధానాలు రాబట్టవచ్చు లాంటి వాటి గురించి అనర్గళంగా మాట్లాడేవాడు.

ఓ సారి అతను వేరే రాష్ట్రంలో ఓ సమావేశంలో హాజరు కావడానికి గాను అతని అసిస్టెంట్ గిరితో కలిసి వెళ్ళాడు.

గిరి చాలా సరదా మనిషి.

అతను– “సార్! కొంతకాలంగా మీ దగ్గర అప్రంటీస్‌గా చేస్తున్నాను. మీరు చెప్పేవి నేనూ చెప్పేయగలను అనే నమ్మకం ఉంది. కనుక ఈ రోజు సమావేశంలో మీ పేరు పిలిచినప్పుడు నేను మీలా వెళ్ళి మాట్లాడతాను. ఒక వేళ కనిపెడితే మీరు కాస్త అనారోగ్యం కారణంగా మీ వంతు నన్ను పంపారని చెప్పేద్దాం. మనం వెళ్ళేది వేరే రాష్ట్రం, పైగా కరోన ఉంది కనుక ఎలాగూ మాస్కు పెట్టుకుంటాం.కనుక ఎవరూ గుర్తు పట్టే అవకాశం కూడా ఉండదు” అని బ్రతిమాలాడు గిరి.

అతని బలవంతం మీద సరే అనేసాడు మధు.

ఆ తరువాత గురుశిష్యులు ఇద్దరూ చాలా జాగ్రత్తలు తీసుకుని ఒకరు మరొకరిలా కనబడేందుకు వేషధారణలలో మార్పులు చేర్పులూ చేసుకున్నారు.

సమావేశంలో ఒకరికి ఒకరు చాలా దూరంగా కూర్చునేలా కుర్చీలు ఏర్పాటు చేసారు.

మధూ, గిరిలు హమ్మయ్య అనుకున్నారు. సమావేశం మొదలయి ఒకరి తరువాత ఒకరు మాట్లాడుతున్నారు.

కొద్ది సేపటికి మధు పేరు పిలవగానే గిరి వెళ్ళి మాట్లాడ్డం మొదలు పెట్టేసాడు.

అంతా బాగానే జరుగుతోంది అనుకున్న సమయంలో ఉరుము లేని పిడుగులా, ఓ పెద్ద వయసు లాయరు లేచి, ఓ ప్రశ్న వేసి, దీనికి సమాధానం చెప్పండి అన్నాడు.

గిరి గుండె జారిపోయింది. మనసులోనే తన దీపం ఆరిపోయిందనీ... తన బతుకు బుగ్గిపాలయిపోయిందనీ అనుకున్నాడు.

మధు వంక దీనంగా చూసాడు.

మరలా కొద్ది సేపటికి ఆ పెద్ద వయసు లాయరు– “మీరు చెప్పలేకపోతే మీకు తెలియదని ఒప్పుకోండి” అన్నాడు నవ్వుతూ.

తెలియదంటే గ్రేట్ లాయర్ మధు పరువు పోతుంది కనుక అలా చెప్పలేకపోయాడు.ఏదో తూ తూ మంత్రంగా చెబితే అంత ఎఫెక్టివ్‌గా ఉండదు... అప్పుడూ మధుకి మాయని మచ్చే. అప్పుడు గిరి ఓ ఐడియాతో తెలివిగా ఆ గండం నుండి బయట పడ్డాడు...

ఇప్పుడు బాగా ఆలోచించి చెప్పు.ఇంతకీ గిరి ఏం చేసి ఉంటాడు. అతనికి ఆ సమాధానం తెలియకపోయినా... మధు పరువు పోకుండా అతను ఏం చేసి ఉండవచ్చు నంటావ్? సమాధానం కాస్త దగ్గర దగ్గరగా చెప్పినా నీ జీతం పెంచేస్తాను చెప్పాడు తర్కారావ్.

“ఏవుంది సార్ తనకి సమయం కావాలని అడిగి పక్కకి వెళ్ళి మధుకి ఫోన్ చేసి ఉంటాడు” చెప్పాడు సుబ్బారావ్.

“ఏడిసినట్టుంది! అది సాధ్యమయ్యే పని కాదు. కనుక నువ్వు చెప్పిన సమాధానం తప్పు. జరిగిందేవిటంటే... అప్పుడు గిరి, కాస్త నిదానంగా ఆలోచించి, నేను దీనికి సమాధానం చెప్పగలను, కానీ ఇది ఓ చిన్న ప్రశ్న. దీనికి సమాధానం చెప్పడానికి నా అసిస్టెంట్ చాలు అనగానే మధు లేచి అనర్గళంగా సమాధానం చెప్పడంతో ఆ పెద్దవయసు లాయరు అవాక్కయిపోయి తల దించేసాడు.

తర్వాత గిరి కాస్త సూటిగా చూస్తూ– “మా అసిస్టెంట్ సమాధానం విన్నారు కదా! తృప్తి చెందారా లేక నన్నూ చెప్పమంటారా అని అడిగాడు.


వెంటనే ఆ పెద్ద వయసు లాయర్‌గారు, “నన్ను క్షమించండి! కాస్త గర్వం ప్రదర్శించాను. మీ శిష్యుడే ఇంత బాగా చెప్పాడంటే మీరు ఇంకా బాగా చెప్పగలరని అర్థమైంది. నన్ను క్షమించండి” అనడంతో హాలంతా చప్పట్లతో నిండిపోయింది.

బతుకు జీవుడా అనుకున్నాడు గిరి.

అదీ అసలు సంగతి.

నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు” అని తర్కారావు చెప్పగానే...

“మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా...” అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.






## ప్రముఖ రచయిత
# కోనే నాగ వెంకట ఆంజనేయులు
## ఫన్ ప్రశ్నలకు-
## సుదర్శనమ్ పంచ్ సమాధానాలు



*Cartoons: Chaitanya*

✦ 'నేను చేసే ప్రతీ పనీ కరెక్టే' అంటే ఎవరూ నమ్మరేంటండీ బాబూ?

**మీరే చెప్పటం వల్ల...! పక్కవాడితో చెప్పించకపోవటం వల్ల...! ఆ పనులన్ని ఏంటో 'డీటైల్స్' తెలీక పోవటం వల్ల... ఇవి చాలా బాబూ?!**



✦ చిలక జోస్యుడు తన చిలకతో తన జోస్యం ఎందుకు చెప్పించుకోడూ?

**అలా చెప్పించుకున్నాకే... చిలకజోస్యుడిగా సెటిల్ అయ్యాడన్న విషయం... 'చిలక' పదుగురిలో 'పలుకు'తుందేమోనన్న ఫియర్‌తో!**



✦ ఉండదని తెలిసి కూడా సీతమ్మ వారు 'బంగారు లేడి' ని అడగడంలో ఆంతర్యం ఏమిటి గురూజీ? (మీ జవాబుకీ నా పేరుకీ లింకు పెట్టకూడదని షరతు)

**అనాది కాలంనుంచి ఆడలేడీస్ సైకాలజీ మీకు తెలిసినట్టు లేదు సామీ...! అసాధ్యాలు అడగటం వాళ్ళ హక్కు... వాళ్ళు వీళ్ళని సాధించకుండా, వాటిని సాధ్యం చేసి తేగలగటం!**





✦ మాయల ఫకీరు ప్రాణం చిలకలోనే ఎందుకు ఉందో మీకు తెలిస్తే చెప్పరూ?

**మొదట్నుంచీ ఫకీరుగారికి చిలక అంటే ప్రాణం...రాకుమారి చిలకల్ని మాయ చేసి ఎత్తుకొచ్చేవాడు... సింబాలిక్‌గా 'చిలకే నా ప్రాణం' అని చెప్పటానికేమో...(చిలక కాకపోతే ఎలక...ఇంతకీ ఈ పరిశోధన దేని గురించటా?!)**



✦ పగలంతా గుళ్ళో దేవుణ్ణి కోరికలతో విసిగించి రాత్రి పూట ఒంటరిగా వదిలేయడం ఏం భక్తండీ?

**రాత్రంతా సవాలక్ష కోరికల్తో విసిగించి, పగటిపూట మనల్ని వదిలేయటంలే?... మన పెళ్ళాలు! అది పతిభక్తి అయినప్పుడు ఇది భక్తే!**



✦ పూర్వకాలంలో మగవాళ్ళు భార్య ఫొటోని పర్సులో పెట్టుకునే వారు. ఇప్పుడు ఎవరూ అలా పెట్టుకోవడం లేదు. ఎందుకని చెప్మా?

**ఇది 'పూర్వకాలం' కాదు కాబట్టి!... అయినా ఇపుడు మగాళ్ళ పర్సు లన్నీ... భార్యల దగ్గరే ఉంటున్నాయి! ఇంకెక్కడ పెట్టుకుంటారు...ఫోటో?!**




✦ 'నిలబడ' లేని నేటి యువత ప్రేమలో ఎందుకు 'పడతారు'? మీకేమయినా తెలుసా?

**'నిలకడ' కోసం ప్రయత్నిస్తే... పడలేమేమోనని... ప్రేమలో!!**

✦ మబ్బుల్లో 'బీర్లు' చూసి 'మందు' ఒలకబోసుకునే వాణ్ణి ఏం చెయ్యాలంటారు మహాశయా?

**మబ్బుల్లో 'మందు' చూసి 'బీరు' ఒలకబోసుకుంటే... అదో పద్ధతి! వీడేదో 'మబ్బు'గాడిలా ఉన్నాడు... వదిలేయండి!**







✦ 'మద్య' లో 'ప్రాణం' తీసేది మద్య పానం అని చెప్పినా ఎత్తిన సీసా దించడు నా మిత్రుడు బీర్బల్. వాణ్ణి ఎలా (ఏ)మార్చాలి?

**దించితే మీరు ఉంచరు (మిగల్చరు) అని డౌట్ కాబోలు మీ మిత్రుడికి... (ఏ)మార్చటం కష్టమే!... మీరెన్ని చెప్పినా!!**



✦ కోడి కూస్తే కూడా లేవని జనాలు కోడిని కోస్తే లేస్తారెందుకని గురువు గారూ?

**కూసింది కోడే కదా అని లేవరు...! కోసింది పెళ్ళాం అయ్యుండొచ్చు... అందుకు లేస్తారు... లేకపోతే కారం పెడుతుందని!!**


✦ కడవంత గుమ్మడికాయ చిన్న కత్తిపీటకు లోకువవడం ఏమైనా బావుందా చెప్పండి?

**రోలొచ్చి మద్దెలతో మొర పెట్టుకోవటం ఏమైనా బావుందా... ముందు ఇది చెప్పండి!**



✦ కేజీ వంకాయలు ఎలా యిస్తున్నావంటే 'తూచి' అని కొంటెగా చెప్పే మా కూరలమ్మికి ఏం జవాబు చెప్పను?

**తూచేనా?... నేను ఆచేమో అనుకున్నా... అని ఆచీ తూచీ చెప్పండి జవాబు... చిలిపిగా! సరిపోద్ది ఇద్దరికీని!!**



✦ బందు నాడు దొరకదని 'మందు' జాగ్రత్త చర్యగా ముందే తెచ్చి పెట్టుకుంటే తప్పా గురువర్యా?



**ముందు జాగర్త లేమన్నా ఇంటికాడ బెడిసి కొట్టాయా శిష్యా?!... మీ ప్రశ్నలో ఇంత ఫ్రస్ట్రేషన్ పలుకుతోంది?!!!**



✦ ఆశ లావు పీక సన్నం – దీనికి ఓ ఉదాహరణ మీ నోటి నుండి వినాలని మా లావు ఆశ?

**'మొక్కు దొడ్డది, హెడ్ బాల్డ్‌ది'!... తీరిందిగా మీ 'లావు'ఆశ?!**


✦ 'నెలత'ప్పేది వాళ్లే కాబట్టి ఆడవాళ్ళని 'నెలత' అంటారని చెబితే ఎవరూ నమ్మరేమిటండీ?



**నమ్మనంత మాత్రాన మీకెందుకూ... ఆ కలత?! అదేదో ఆ తప్పించిన వాళ్ళకి గాని!!**

# కనువిప్పు

కొమ్ముల వెంకట సూర్యనారాయణ
9949602721



**1000 రూపాయలు బహుమతి పొందిన కథ**

**ఆఫీస్ నుండి ఇంటికొచ్చేసరికి వినోద్ పరిస్థితి ఏదో పుస్తకంలో చదివినట్లు "గతంలో భర్త యింటికి వచ్చేసరికి భార్య జేబు చూసేది... తల్లి కడుపు చూసేది... ప్రస్తుతం ఇద్దరూ కలిసి టి.వి సీరియల్ చూస్తున్నారు" అన్నట్లుగానే తల్లి, భార్య ఇద్దరూ సీరియల్ చూడటంలో తలమునకలై పోయారు వినోద్‌ని ఏమీ పట్టించుకోకుండా.**

ఒక పావు గంట గడిచింది. అయినా ఆ సీరియల్ లోంచి బయటకు అడుగుపెట్టలేదు. అంతే! ఒళ్ళు మండిపోయి విసురుగా టేబుల్ పై నున్న ఖాళీ స్టీలుగ్లాసు గట్టిగా నేలకేసి కొట్టాడు.

"ఏంటే!... ఆ అనసూయమ్మ కోడలు, దాని వంటింట్లో ఏదో చప్పుడు అవుతుంటే అదేం పట్టించుకోకుండా టీ.వి. చూస్తూ కూర్చున్నట్టుందే" అంది వినోద్ తల్లి తన కోడలు రమతో వాళ్ళ ఇంటి పక్కనే ఉండే అనసూయమ్మ కోడలను ఉద్దేశించి.

"అవునండీ! టీవీలో సీరియల్ చూస్తూ అనసూయమ్మ కోడలుకి తెలియటంలేదనుకుంటానండీ..." తిరిగి సమాధానమిచ్చింది రమ తన అత్తగారికి.

"మీ అమ్మకడుపులు మాడా!... ఆ చప్పుడు పక్కఇంటిలోంచి విని పించింది కాదే... మన ఇంటిలోనే! నేనే ఖాళీ స్టీలుగ్లాసు గట్టిగా నేల కేసి కొట్టాను!" అన్నాడు వినోద్.


"అదేంటండీ! అలా ఎందుకు చేసారు?" సీరియల్‌లోంచి తల ఎత్త కుండానే అంది రమ తన భర్త వినోద్‌తో.

వినోద్ తల్లి అయితే గుడ్లప్పగించి ఆ సీరియల్ చూడటంలో మునిగి పోయి... ఆ మాత్రం స్పృహలో కూడా లేదు.

"ఎందుకా! వచ్చి పావుగంట అయ్యింది. కాస్త టీ నీళ్ళు తగలేస్తారేమో నని!!" అన్నాడు వినోద్.

"జీవితాంతం ఆగండి– సీరియల్ అయిపోనివ్వండి పెడతా"నంది భార్య రమ.

"జీవితాంతం ఆగండి– సీరియల్ అయిపోవాలా? అది అయిపోయే సరికి నా జీవితం అంతం అయిపోతుందే నీ మొహం మండ!...



నీ టీ వద్దు! నీ సీరియల్ అయిపోవటం వద్దులే! దానిలోనే మునిగిపో" అన్నాడు చిర్రెత్తుకొచ్చి.

"అది కాదండి... నేనన్నది 'జీవితాంతం ఆగండి' సీరియల్ ఈరోజు ఎపిసోడ్ అయిపో నివ్వండి అన్నానండి!" అంది

"సరే! నీ ఇష్టం వచ్చినట్టు తగలడు!" అని తన రూమ్‌లోకి వెళ్ళిపోయాడు వినోద్.

✦ ✦ ✦


తలుపు చప్పుడైతే రమ తలుపు తీసి గుమ్మా నికి బయట ఉన్న వినోద్‌ని చూసి–

"హేవండీ! హంతా హయిపోయిందండి. హనసూయమ్మ గుండెపోటుతో చనిపోయిం దండి... చనిపోయిందండీ!" చీరచెంగు నోట్లో దోపుకుని మరీ కళ్ళ వెంబడి బుడబుడా... కన్నీళ్ళు కార్చుకుంటూ చెప్పింది.

గుండ్రాయిలా ఉండేది ఇంతలోనే ఇలా జరిగిందేంటని అట్నించి అటే అనసూయమ్మ ఇంటికి అనసూయమ్మ భర్తని పరామర్శిద్దా మని, చేతిలోని కేరేజ్ బ్యాగ్ అక్కడే పడేసి, వెనుకనుండి రమ ఎంతగా కేకేస్తున్నా... విన కుండా వెళ్ళాడు వినోద్.

✦ ✦ ✦

"మన చేతుల్లో ఉంటుందా ఏమిటీ?... గుండెను గేదెకి కట్టిన గుదిబండలా దిటవు చేసుకోవాలండి" అన్నాడు వినోద్... చేతిలో ఖాళీగ్లాసు పట్టుకుని కర్రకుర్చిలో బిర్ర బిగు సుకుపోయి వెర్రి మొహం వేసుకుని కూర్చున్న




అనసూయమ్మ భర్తను చూసి.

"నా చేతుల్లో లేకపోవటమేంటి? నా చేతి లోనే గ్లాసు ఏడ్చింది!... కాఫీ నీళ్ళు తగలేయ మంటే అదేదో సీరియల్‌లో అనసూయమ్మెవత్తో చనిపోయిందట! తలంటుకుని వస్తే గానీ కాఫీ నీళ్ళు పోయదట! ఇంతకీ ఏంటీ... గుండె, గేదె అంటూ ఏదో అన్నారు?!" అన్నాడు అన సూయమ్మ భర్త.

"అబ్బబ్బే! అదేం లేదండీ!" అంటూ నెమ్మ దిగా అక్కడినుంచి జారుకున్నాడు.


ఇంటికొచ్చేసరికి "మీ మొహం మండా! ఏదీ పూర్తిగా వినరే... సీరియల్‌లో అనసూయమ్మ గుండెనొప్పితో చనిపోయిందండి అని నేను చెప్పే లోపలే, వెధవ కంగారు మీరునూ!" అని తిరిగి మరల వినోద్‌కే అక్షింతలు వేసింది రమ.


"దీని మొహం మండ! ఏదో ఇంట్లో వాళ్ళే చచ్చిపోయినట్లు గుమ్మానికి ఎదురొచ్చి మరీ చెప్పి తిరిగి నన్నే దెప్పిపొడుస్తుంది!" అని మనసులో అనుకున్నాడు.


అనసూయమ్మ ఇంటి దగ్గరనుంచి వచ్చి నాలుగు గంటలైనా పచ్చిమంచినీళ్ళైనా ఇవ్వ కుండా మరల ఇంకో సీరియల్‌లో లీనమై పోయిన తల్లీ, భార్యలను చూసి– "ఏంటీ!... కనీసం భోజనం పెట్టేదేమైనా ఉందా? అప్పుడే వచ్చి నాలుగు గంటలైంది" అన్నాడు వినోద్.

"ఏ మొహం పెట్టుకుని అడగాలనిపిస్తుంది రా! చెట్టంత అనసూయమ్మ చనిపోయిన బాధలో మేముంటే. శవం అలా కాటికి వెళ్ళిన తరువాత ఇంక భోజనం ఏమిటి?! "అన్నారు ముక్తకంఠంతో అత్తా కోడళ్ళు.

"మీ చావు మీరు చావండి! నేను బయట






హోటల్‌కి వెళ్ళుతున్నా!" అని విసురుగా బయటికొచ్చాడు వినోద్.

హోటల్‌కి వెళుతూ వెళుతూ దారిలో కూడా మనసులో ఒకటే ఆలోచన... తల్లీ, భార్యల సీరియల్స్ పిచ్చిని ఎలా పోగొట్టాలా అని.

చివరకు ఓ బ్రహ్మాండమైన ఆలోచన వచ్చే సరికి, సుష్టుగా భోంచేసి, ఇంటి బాట పట్టాడు.

✦ ✦ ✦

"ఏవండీ! ఈ మధ్యన వరసగా ఆఫీస్‌కి సెలవులు పెట్టేసి ఇంటి పట్టునే ఉండి పొద్దున్నుంచి సాయంత్రం వరకు సీరియల్స్ చూస్తూ గడిపేస్తున్నారేంటి?" అడిగింది రమ, వినోద్‌ని.

"మీరు సీరియల్స్ చూస్తూ ఎంత బాగా ఆనందిస్తున్నారో నేను కూడా సీరియల్స్ చూస్తూ, "పడుచు పెళ్ళాం-తింగరి మొగుడు" సీరియల్‌లోగా నీ వెనకెనకే బొచ్చుకుక్కలా తిరుగుతూ, నీ తల్లో పేలు చూస్తూ తనువు చాలిస్తే నా జీవితం ధన్యం" అన్నాడు వినోద్.

తరచుగా ఆఫీస్‌కి సెలవు పెట్టి పొద్దున్నుంచి సాయంత్రం వరకు సీరియల్స్ చూడటంతోనే కాలక్షేపం చేస్తున్నాడు.

"అమ్మో! ఇదేదో కొంప కొల్లేరు అయ్యేలా ఉంది!" అనుకుంది రమ తన మనసులో

✦ ✦ ✦

"ఏమేవ్! సరదాగా మారేడుమిల్లి వెళదాం! చాలా కాలమయింది కదా! ఔట్‌డోర్‌కి వెళ్ళి, అక్కడే ఎన్నో సైట్ సీయింగ్స్ ఉన్నాయి. అలాగే చక్కని జలపాతం ఉంది" అన్నాడు వినోద్... భార్య రమతో.

నోరెళ్ళబెట్టి చూస్తూ నిలుచుండిపోయింది తన భర్త వంక. ఎప్పుడో పెళ్ళైన కొత్తలో తప్పితే తరువాత ఎప్పుడూ కనీసం బయటకు సరదాగా తీసుకెళతాను అని కూడా ఎప్పుడూ తన భర్త నోటినుండి విన్న పాపాన పోయింది లేక పోయేసరికి.

అంతలోనే- 'ప్రియురాలి మోజులో పెళ్ళాం బూజు' సీరియల్‌లోలా పెళ్ళాన్ని సుందరమైన జలపాతాలు చూపిస్తానని అత్యం త ప్రమాదకరమైన జలపాతానికి తీసుకెళ్ళి ఆ జలపాతంలో స్నానం చేద్దామంటూ ముందు మొగుడు దిగుతున్నట్టు నటించి, పెళ్ళాం దిగిన వెంటనే వెనకనుంచి తోసేసి, అతను పైకొచ్చి- కాలు జారి పెళ్ళాం జలపాతంలో మునిగి

> **సీరియల్ సామెతలు!**
>
> **వాన రావడం... ప్రాణంపోవడం...**
> **సీరియల్ ముగియడం- ఎవరి కెరుక!?**
>
> ✦✦✦
>
> **ఇంట్లో సీరియల్ మోత...**
> **బయట కరోన వాత... ఎటూ పోలేం!**
>
> ✦✦✦
>
> **సీరియల్ కథ విని... అత్తకు కోడలు**
> **యేమౌతుంది అని అడిగాడంట!?**
>
> -కె.ఎస్.

పోయింది అని పెడబొబ్బలు పెట్టిన మొగుడులా, తన భర్త వినోద్ తనని అలా చేద్దామనే ఉద్దేశమేమైనా ఉందా అనే ఊహ వచ్చేసరికి... ఒళ్ళంతా భయంతో వణికిపోయింది.

ఇక అక్కడినుంచి సీరియల్స్ చూడటం కాదు కదా... ఏకంగా మంచం ఎక్కేసింది.

✦ ✦ ✦

"అమ్మా!కాఫీ!" వినోద్ చేతిలో కాఫీ కప్పు పట్టుకుని తన తల్లికివ్వబోయాడు.

ఎప్పుడూ కోడలే కాఫీ తెచ్చియిచ్చేది! ఈ రోజు కొడుకే స్వయంగా కాఫీ కప్పుతో ప్రత్యక్షమవ్వగానే బిగ్రబిగుసుకుపోయింది వినోద్ తల్లి.

"అదేంటమ్మా! అలా బిగ్రబిగుసుకుపోయావు?" అడిగాడు వినోద్ తల్లిని.

"ఏం లేదు!ఏంలేదు!!"అంటూ "అక్కడ పెట్టి వెళ్ళు" అని చెప్పింది... కానీ ఆ కాఫీ కప్పుని ముట్టుకోవడానికి భయపడిపోయింది. కారణం 'కొడుకే కాలయముడైన వేళ' సీరియల్‌లో లాగ విషం పెట్టిన కాఫీ ఇచ్చి కొడుకు తనను చంపేయాలని చూస్తున్నాడా అనే భయంతో.

✦ ✦ ✦

హమ్మయ్య! ఇద్దరికీ తెలిసొచ్చిందిలే అని అర్థమై వినోద్, తన భార్య రమతో- "నా కర్థమైంది! ఎందుకు అంతగా భయపడుతున్నావో! చూసావా? ఎంతగా సీరియల్స్ ప్రభావితం చేస్తున్నాయో?" అని చెప్పేసరికి ...


"ఇంకెప్పుడూ సీరియల్స్ చూడటానికి బానిసయ్యేంత పరిస్థితి తెచ్చుకోన"ని మనఃస్ఫూర్తిగా చెప్పింది రమ.

అలాగే వినోద్, తల్లి దగ్గరకెళ్ళి-"చూసావా! ఎంతగా సీరియల్స్‌కి బానిసలయ్యారో? సొంత కొడుకు తెచ్చి ఇచ్చింది తీసుకోవడానికి భయపడుతున్నావంటే...అందుకే మీకు తెలియాలనే ఈ నాటకమాడింది. చూడండి ఏ సీరియల్ మంచిని ప్రభోదిస్తుందో అది చూడండి!... అప్పుడు ఇటువంటి భయాందోళనలు పడవలసిన అవసరం ఉండదు" అన్నాడు వినోద్.

"నిజమేరా! మా సీరియల్స్ పిచ్చిలో పడి నిన్ను ఎంతగా ఇబ్బంది పెట్టామో?... ఇకపై అలా జరగదు." హామీ ఇచ్చింది వినోద్ తల్లి.


"హమ్మయ్య!" అంటూ ఊపిరి పీల్చుకున్నాడు వినోద్.

## నవ్వే ఆనందం




కార్టూన్ ఫీచర్స్

## మనజనాలు




## లాఫింగ్ పిల్




## ఫ్యూచర్ పంచ్






**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చుదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక కారు దగ్గరకు వెళ్ళిన సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... ఓలే చేసిన పొరపాటు గ్రహించిన ఓసే, ఆ విషయం చెప్పడానికి ఫోన్‌చేసాడు!

ప్రస్తుతం...

"ఇంటికి వెళ్లే లోపు కిడ్నాప్ చేయిస్తాను."

"అది సాధ్యమా?"

"ప్రయత్నిస్తాను!"

"సరే ఏదో ఒకటి ఏడువు... నాకు నష్టం వస్తే ఊరుకోను. ఖబడ్దార్."

ఓసే పదేపదే, ఓలే ఫోన్‌కు రింగ్ చేయడం మొదలుపెట్టాడు. కానీ, ముక్కలైన ఫోన్‌కు కాల్ వెళ్లలేదు.

నాలుగయిదుసార్లు ఫోన్ చేసినా, ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో, ఈసారి కోపంతో ఓసే తన ఫోన్‌ను నేలకేసి కొట్టాడు.

ఐతే, బండ ఫోన్ అవడం వల్ల... అది పగలలేదు.

"వీడు ఎక్కడ చచ్చాడో... ఎవత్తిని ఎత్తుకుపోయాడో? ఏదో రాంగ్ కనెక్షన్‌ను ముట్టుకున్నట్లు ఉన్నాడు." అనుకున్నాడు ఓసే.

మళ్ళీ ఫోన్ తీసుకొని, సుబ్బుకు ఫోన్ చేసాడు.

"చెప్పరా పంది వెధవా!!"

"ఆ అమ్మాయి ఫోటో... ఒక్కటే ఇచ్చావ్ నువ్వు. అది మా వాడికి ఇచ్చాను. ఆ అమ్మయి ఫోటో... వాట్సాప్‌లో పంపుతావా?"

"ఎందుకు? ఏమైన జరిగితే నేను ఇరుక్కోవడానికా?"

"పోనీ ఆ అమ్మయి కారు నెంబర్, అడ్రస్ చెప్పు!"

"ఫోటో ఇస్తేనే తప్పుడు అమ్మాయిని తీసుకెళ్ళారు. ఇలా చెబితే ఇంకెవరినో ఎత్తుకుపోతారు?" చిరాగ్గా అన్నాడు సుబ్బు.

"మరి ఎలా కిడ్నాప్ చేయాలి? చెబితే చెప్పు. లేకపోతే మానెయ్యి!" అన్నాడు.

సుబ్బు ఒక క్షణం ఆగి-

"వైట్ honda కార్...TX 5698. ఇప్పుడే బయల్దేరింది. ఆమె ఇంటి అడ్రస్ రాస్కో." చెప్పాడు సుబ్బు.

అడ్రస్ రాసుకొని, ఓలే చెప్పాడు–

"రిలాక్స్ ఐపో...నా మనుషులున్నారు. చూసుకుంటారు. ఆ అమ్మాయి, ఇక ఇంటికి వెళ్ళదు ఈ రోజు!... మధ్యలోనే కిడ్నాప్ చేయిస్తా!" అన్నాడు.

ఓసే మైఖేల్‌కు ఫోన్ చేసాడు.

ఆరడుగుల ఎత్తు, భారీకాయం బాన పొట్ట, బూరెల్లాంటి బుగ్గలున్న మైఖేల్ టివి చూస్తూ, కె.ఎఫ్.సీ నుండి తెచ్చుకున్న చికెన్ ముక్కను పంటి కింద వేసుకొని దాన్ని హింసిస్తూ తిన సాగాడు.

హ్యూస్టన్ నగరంలో ఇలాంటి గ్యాంగులు చాలా ఉన్నాయి.

ఒక గ్యాంగుకు మరొక గ్యాంగుకు సంబంధం ఉండదు గానీ అవసరం అయినప్పుడు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఉంటారు.

"హలో..." అన్నాడు మైఖేల్.

"అర్జెంట్... వెరీ అర్జెంట్!" అన్నాడు ఓసే.

"అర్జెంటైతే బాత్ రూం కు పో! నాకెందుకు ఫోన్ చేసావ్?" అన్నాడు మైఖేల్... ఫ్రైడ్ చికెన్ ముక్క తింటూ!

"యెహే అది కాదు!... అర్జెంట్‌గా ఒక అమ్మాయిని కిడ్నాప్ చెయ్యాలి." చెప్పాడు ఓసే.

"ఎంత అర్జెంటుగా? రేపా...ఎల్లుండా?"

"కాదు! ఈరోజే!!"

"ఈరోజా?! ఇంకేం రోజు? అయిపోయింది కదా ఈ రోజు!"

"ఈ రోజంటే రోజు కాదు. ఈ రాత్రికి... ఇప్పుడే!"

"ఇప్పుడా? ఇంత అర్జెంటా?"

"అవును."

"రాత్రి పూట డ్యూటీ చేయడానికి నేనేమైనా చంద్రుడిని అనుకున్నావా?"

"తప్పదు. చెయ్యాలి!"

"నీ తోక ఉన్నాడు కదా... ఆ ఓలే గాడు, వాడేం చేస్తున్నాడు?"

"వాడే ఉంటే నీకెందుకు ఫోన్ చేస్తాను?"

"కానీ ఇంత స్పీడ్‌గా చెప్తే ఎలా? ప్లానింగు అదీ చూసుకోవాలి కదా?"

"నువ్వైతేనే అర్జెంటుగా చెయ్యగలవు... క్షణాల్లో ప్లాన్ వేసి, అరక్షణంలో ఎత్తుకురా గలవు. అందుకే నీకు ఫోన్ చేసాను. ప్లీజ్! ఈ ఒక్క సహాయం చేసి పెట్టు!"

"సహాయమా? అంటే డబ్బులివ్వవా?"

"నో! నో!! ఇస్తాను."

"ఎంతిస్తావ్?"

"ఐదు వందల డాలర్స్!"

"నో..వెయ్యి కావాలి!"

"ఆరువందలు!"

"నో..వెయ్యి!!"

"ఆరువందలా ఒక్క డాలర్!"

"జోకా? సరే...తొమ్మిది వందలు ఇవ్వు."

"ఏడొందలు!"

"నీతో ఇదే సమస్య ఓసే! ఏంటి ఈ బేరం? ఇస్తే ఇవ్వు లేకపోతే లేదు."


"ఏడువందలా యాభై!"

"అరేయ్! నీ బేరం వింటుంటే...అర్జెంటుగా నా తలకాయ తీసుకెళ్ళి పొయ్యి మీద పెట్టాలని పిస్తోంది. సరే, ఎనిమిదివందలు చేసుకో!"

"ఏడువందలా అరవై!"

"ఓరేయ్! ఓసే!! ఏం బేరమ్రా అది? అందుకే నీతో పని చేయాలంటే చిరాకు వస్తుంది. సరే... చివరగా ఏడువందలా ఎనభై డాలర్లు. ఇక నువ్వేం మాట్లాడకు."

"775?"



"సరే చావు! అంతే ఇవ్వు. ఏం చెయ్యాలి?"

"సింపుల్! కారు నెంబర్ చెప్తాను రాస్కో. ఇంకో పదిహేను నిమిషాల్లో ఆ కారు నువ్వున్న ఇంటిని క్రాస్ చేసి వెళుతుంది. ఇక ఏం చేస్తావో చూసుకో... నీ ఏరియాలో కాస్త చీకటిగా ఉంటుంది. అదే నీకు అడ్వాంటేజ్!"

"ఆ కారులో ఆ అమ్మాయితో పాటు ఇంకెవరైనా ఉంటారా?"

"తెలీదు!"

"ఏంటీ? తెలీదా?"

"అవును. తెలీదు. అందుకేగా నీకు 775 డాలర్లు ఇస్తోంది."

"ఆ కారులో మగాళ్ళు ఉంటే, ప్రతిఘటిస్తే... నన్ను ఓ రెండు తంతే?"

"తంతే తన్నించుకో... ఆ అమ్మాయిని మాత్రం కిడ్నాప్ చేసెయ్యి. అందుకేగా నీకు 775 డాలర్లు ఇస్తోంది."

"ఆ అమ్మాయికి కరాటే, జూడో లాంటిది ఏమైనా వచ్చా?"

"తెలీదు. అందుకేగా నీకు 775 డాలర్లు ఇస్తోంది."

"ఒరేయ్! ఆమె దగ్గర తుపాకీ ఏమైనా ఉందా? అదైన చెప్పి చావు!"

"తెలీదు. అందుకేగా నీకు 775 డాలర్లు ఇస్తోంది!"

"కిడ్నాప్ చేసి ఏం చెయ్యాలి?"

"ఆమెను రెండు రోజులు... నీ ఇంట్లో ఉంచుకో... తిండి పెట్టు. ఆ తర్వాత వదిలేయ్యాలి!"

"ఇదేం కిడ్నాప్? నువ్వు నా మీద ప్రాక్టికల్ జోకేమైనా వేస్తున్నావా?"

"లేదు!"

"మరి ఆమె తిండి ఖర్చు?"

"అందుకు..."

"ఆగు! అగంతే!! అందుకేగా నీకు 775 డాలర్లు ఇస్తోంది...అని అన్నావంటే ఇప్పుడే ఫోన్ పెట్టేస్తా."

"అనను... అందుకు సపరేట్‌గా ఇస్తాను. ఓకేనా?"

"ఓకే! డన్!!"ఫోన్ పెట్టేసాడు.

'హమ్మయ్య. ఫుల్‌గా తిని... ఆ లెక్క మొత్తం ఆమె అకౌంట్లో వేసేసి... ఓసేగాడి దగ్గర ఎక్కువ డబ్బులు నొక్కెయొచ్చు." మనసులో అనుకున్నాడు మైఖేల్.

✦✦✦

క్షణాల్లో ప్లాన్ వేసి, కిడ్నాపులు చేయడం, కార్లు ఎత్తుకుపోవడం, టూరిస్ట్ ఏరియాలో సెల్‌ఫోన్లు ఎత్తుకుపోవడం... ఇవన్నీ మైఖేల్‌కు వెన్నతో పెట్టిన విద్య.

మైఖేల్ ఇల్లు హైవేకు ఒక పక్కన ఉంది. సన్నటి గొట్టంలా ఉన్న నైట్ విజన్ పవర్ఫుల్ టెలిస్కోప్ తీసుకొని... తన ఇంటి పక్కనే ఉన్న చెట్టెక్కి హైవే మీద వస్తున్న కార్లను చూడ సాగాడు.

ఆరు నిమిషాల తర్వాత... కొన్ని మైళ్ళ దూరంలో కారు కనిపించింది.

వెంటనే చెట్టు నుండి దూకాడు.


తన కారు ఎక్కి, సరిగ్గా ఆమె కారు దగ్గరికి రాగానే, తన కారును హైవే మీదికి ఎక్కించాడు.

ఆమె కారు వెనకే వెళుతూ గమనించాడు.

కారులో ఆమె తప్ప ఎవరూ లేరు. హైవే మీద వాహనాలు వేగంగా వెళుతున్నాయి. పది నిమిషాల తర్వాత, ఆమె కారు హైవే నుండి దిగి నిర్మానుష్యంగా ఉన్న మరో రోడ్డెకింది.

తన గ్లాస్ డోర్ తెరిచి, సైలెన్సర్ ఉన్న తన



తుపాకీ చేతుల్లోకి తీసుకొని ఆమె కారు వెనక టైర్‌ను కాల్చాడు.


టైర్ పంక్చరయ్యి, శబ్దం వచ్చింది.

నిజానికి పంక్చరైనా సరే ఇంటి దాకా కారు డ్రైవ్ చేయొచ్చు. అలాంటి టైర్లు అవి. ఐనా సరే, ఏం శబ్దం వచ్చిందబ్బా... అని కారును ఓ పక్కన ఆపి, కిందికి దిగింది.

మైఖేల్ ఆమె పక్కన కారు ఆపి–

"వాట్ హాపెండ్ మేడం?..." అనుకుంటూ ఆమె దగ్గరికొచ్చాడు.

ఆమె తన కారు టైర్ వంక చూపించి, ఏదో చెప్పబోతుంటే...ఆమె మొహం మీద క్లోరోఫాం స్ప్రే చేసి, వేగంగా అమెను తన కారు వెనక సీట్‌లో వేసుకొని, ఆమె పై దుప్పటి కప్పి... క్షణాల్లో మాయమయ్యాడు.




అతడు వెళ్ళిన పది నిమిషాల తర్వాత... రామం కారు, రాఘవరావు కారు అక్కడికొచ్చి ఆగాయి.

తండ్రి రాఘవరావు కారును ఇందు డ్రైవ్ చేస్తోంది. రామం, చందు కారు దిగి అటూ ఇటూ చూస్తూ ఆగిపోయి ఉన్న కారు దగ్గరి కొచ్చారు.

"రచన... రచన..." రామం గట్టిగా కేకలు వేసాడు. చీకట్లో అటూ ఇటూ చూసాడు.

"కారు టైర్ పంక్చర్ అయ్యిందిరా... ఇంతలోనే ఎటెళ్ళింది?" అన్నాడు చందు.

ఆమెను ఎవరో కిడ్నాప్ చేసి ఉంటారనే అనుమానం ఇంతవరకూ రాలేదు.

అసలు విషయం ఏమిటంటే... బయలుదేరే ముందు రామం, రచన, చందు...రామం కారులో..... ఇందు తన కారులో... రాఘవ రావు, అతని భార్య ఒక కారులో బయల్దేరారు.

అసలు కిడ్నాప్ చేయాల్సింది కూడా... ఇందునే. ప్రోగ్రాంలో మార్పుల వల్ల 6వ నెంబర్ ఐటంగా సౌమ్య డాన్స్ చేసింది. దానితో, ఓలే సౌమ్యను కిడ్నాప్ చేసాడు.

సుబ్బు, ఓసేకు 'ఇందు' కారు నెంబర్ ఇచ్చాడు. ఐతే సుబ్బుకు తెలియని విషయం ఏమిటంటే... మధ్యలో మూడు కార్లు ఒక చోట గ్యాస్ స్టేషన్ దగ్గర ఆపి పెట్రోల్ పోయించు కున్నారు.

అప్పుడు రచన, తాను సరిగ్గా ఇందు నడిపే మాడల్‌బండి, ఒక సెకండ్‌హాండ్ ఎస్.యూ.వి కారు కొనాలనుకుంటున్నాని చెప్పింది.

"సరే అక్క! మా ఇంటి జంక్షన్ దాకా మీరు నడపండి." అని తన కారు తాళం రచనకు ఇచ్చి, తాను... తన తండ్రి కారు నడిపింది ఇందు.

ఇదంతా తెలిస్తే సుబ్బు ఏమౌతాడో మరి.

✦✦✦


ఓలే, పగిలిపోయిన తన సెల్‌ఫోన్ ముక్కలను ఒక టేబుల్ మీద పెట్టి, సెల్ ఫోన్‌ను బాగు చేయాలని ప్రయత్నించసాగాడు.

"ఇప్పటిదాకా బానే ఉంది కదా? ఇంతలోనే నీ ఫోన్‌కు ఏమయ్యింది?"అడిగింది సౌమ్య.


"ఏదో ఒహటి. అయ్యిందిలే.." అన్నాడు.

సౌమ్యతో ఏం మాట్లాడలన్నా... భయంగా ఉంది ఓలేకు. **(సశేషం)**



# దీపారాధన!



రంగనాథ్ సుదర్శనం
9866265630

**1000 రూపాయలు బహుమతి పొందిన కథ**

**ఉదయమే ఇంటిముందు భజన సంకీర్తన వినపడగానే ఎవరబ్బా! ఏంటిది?... అనుకొని లైట్ ఆన్ చేసి తలుపు తెరుచుకొని బైటికి వచ్చాను.**

**భవాని మాలధారులు,**

**అయ్యప్ప మాల ధారులు,**

**ఆంజనేయ మాల ధారులు,**

**రామ భక్తులు, బాబా భక్తులు...**

వారితో పాటు నా శ్రీమతి, మా అమ్మ, మా అత్తగారు, నా చెల్లెలు, మా పిల్లలు ఊరు వాడ, ఇరుగు పొరుగు పిల్లా జల్లా...అంతా చక్కగా స్నానాదికాలు ముగించుకొని, శుభ్రంగా పూజా వస్త్రాలు ధరించి... విభూది, కుంకుమబొట్లు పెట్టుకొని, చేతిలో పూజాద్రవ్యాలతో రకరకాల వాయిద్యాలను జోరుగా వాయిస్తూ...భగవన్నామ కీర్తనలు పాడ తున్నారు.

అలా... ఆశ్చర్యంగా నోరెళ్ళబెట్టి చూస్తూ వుండగానే– “అబ్బా! ఎవరైనా చూస్తే బాగోదు... మీరు త్వరగా రండి!” అంటూ నా శ్రీమతి గుద్దులరిమి గదుముతూ ఆజ్ఞాపించింది.

“అంతేగా... అంతేగా...” అంటూ, మారు మాట్లాడకుండా ఉన్న పళానా రెడీ అయి గుంపులో కలిశాను.

ఏంటి ఇదంతా... ఏదైనా కుంభమేళాలో ఇరుక్కుపోయానా ఏంటి? అనిపించింది ఒక్క క్షణం.

ఎప్పుడో కానీ గుడి మెట్లెక్కని నా భార్య పిల్లలను చూస్తే, నాకు కళ్ళు తిరిగి పోయాయి.

అబ్బో!... భక్తి శ్రద్ధలతో, అర్ధ నిమిలిత నేత్రాలతో మైమరచి, భక్తి సాగరంలో ఓలలాడుచున్నారు మావాళ్ళంతా.

ఇక గుడిలో ఒకవైపు హోమాలు, యజ్ఞాలు, నోములు, వ్రతాలు అబ్బాబ్బా...చెప్పనలవి కావటం లేదు.

గుడిచుట్టూ కొందరు పొర్లు దండాలు పెడుతున్నారు... కొందరు హారతి అరచేతిలో వెలిగించుకొంటున్నారు... కొందరు శూలాలు గుచ్చు కుంటున్నారు, మరికొందరు మెట్లకు పూజలు చేస్తున్నారు, కొందరు రక్తాలు కారుతుండగా మోకాళ్లతో మెట్లెక్కి వస్తున్నారు.




పూజారులు పూజ మొదలు పెట్టారు.

ఒకరిద్దరు కాదు... నూటఒక్క మంది పూజారులు పూజాదికాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి, రాములవారికి, బాబా గారికి పాలతో, పంచామృతాలతో... లక్ష నీటి బిందెలతో అభిషేకం జరుగుతుంది.

విషయం అర్థం కాక నాకు పిచ్చెక్కుతుంది.

ఆడంబరంగా లక్షవత్తుల దీపాలంకరణ, పదిలక్షల కొబ్బరికాయలు ఫటేల్ ఫటేల్ మని పగిలి పోతున్నాయి.

ఇదంతా ఎందుకు చేస్తున్నారు? బహుశా కరోన వ్యాధి నుండి ప్రజలను కాపాడమని దేవుడిని మొక్కుతున్నారు కావచ్చు అనుకున్నాను.




అవును నిజమే! ఇప్పటివరకు మందు కనిపెట్టని ఆ మహమ్మారిని జయించడం భగవంతుడికి తప్ప... ఎవరికి సాధ్యం అవుతుంది చెప్పండి?... అందుకే కాబోలు ఈ పూజలు అనిపించింది.

అయినా సందేహ నివృత్తి కోసం పక్కనే ఉన్న మా ఆవిడను, మెల్లిగా విషయం ఏమిటని అడిగాను.

మా ఆవిడ కసుక్కున నా కాలు తొక్కి...

"చాల్లేండి సంబడం! ఎవరైనా వింటే నవ్వి పోతారు! ఆ మాత్రం లోకజ్ఞానం లేకపోతే ఎలా? ఆ సమస్య కారణంగా ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు అల్లకల్లోలమౌతున్నాయి తెలుసా!" అంది మూతిని మూడు వంకరలు తిప్పుతూ.

తెలుసు... తెలియదు... అన్నట్లు తల నిలువుగా, అడ్డంగా... అడ్డదిడ్డంగా ఊపాను.

నా భార్యకు ఏమర్థమైందో ఏమో కానీ... మళ్ళీ నా మీద విరుచుకు పడింది.

"ఆడవాళ్లు ఇళ్ళల్లో వంటలు చెయ్యడం లేదు... మనసు పాడై పొయి పొయ్యి మీది వంటలు మాడిపోతున్నాయి... ఆకలి వేయడం లేదు. అన్న పానాదులు సహించడం లేదు... భార్యాభర్తలు విడిపోతున్నారు. పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయి. రాజకీయ నాయకుల మీటింగులు వెలవెల బోతున్నాయి. జనానికి బీపీలు పెరిగి పిచ్చి లేస్తుంది... తెలుసా!" అంది నా శ్రీమతి నాపై రుస రుసలాడుతూ..

"ఖర్మ...ఖర్మ!" అని తలపట్టుకొని... "ఇంత గందరగోళం జరుగుతున్నా మీకు మాత్రం చీమ కొట్టినట్లు కూడా లేదు కదా ...!! అసలు మనిషేనా మీరు?"


"దేవుడా!ఏమ్మొగుణ్ణిచ్చావు తండ్రి! బాబా... బాబా!" అంటూ నెత్తి కొట్టుకుంది నా భార్య.

నాకేమి అర్థం కాలేదు!

నా పక్కనే ఉన్న ముసలావిడా– "త్వరగా పూజ కానివ్వండి పంతులుగారు! చచ్చేలా వున్నానయ్యా! నేను చచ్చేలోగా నైనా నా కోరిక నెరవేరాలని గట్టిగా పూజ చెయ్యండయ్యా! ఈ జన్మకు నా కోరిక నెరవేరే అదృష్టం ఉందో లేదో? దేవుడా...! ఈ బాధను త్వరగా తీర్చు తండ్రి!" అంది.

ఓరి! దేవుడా! ఇదేంట్రా బాబు అనిపించింది నాకు.



నా పక్కనే ఉన్న ఓ పెద్దమనిషిని విషయమేంటని కదిపి చూసాను.

కస్సున లేచాడు నామీదికి! “వుండవయ్యా బాబు! ఇల్లు కాలి ఒకడేడుస్తుంటే, మధ్యలో నీ గోలేంటి?!”

మా ఆవిడ నా వైపు గుడ్లురిమి చూసింది.

ఎందుకొచ్చిన ఖర్మరా బాబు అనుకుని నోరు మూసుకున్నాను.

కానీ నాకు విషయం మాత్రం అర్థం కాలేదు. భక్తులందరికి విజ్ఞప్తి, బైట తొక్కిసలాట జరుగుతుంది. అందరూ సంయమనం పాటించాలి. మన కోరిక నెరవేరాలంటే మనం ఈ సమయంలో ఓపికగా ఉండాలి.

“జైశ్రీరామ్... జైశ్రీరామ్...” అంటూ బిగ్గరగా అరుస్తున్నాడు ఒక పెద్దాయన.

“మనమేమి చేతకానివారము కాదు! చేతులు కట్టుకొని కూర్చోలేదు! ఇంతటి అన్యాయాన్ని, ఘోరాన్నీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. అందుకే మనం ఈ విషయాన్ని త్వరగా తేల్చి, సత్యం న్యాయం జరగాలని కోర్టులో కేసు కూడా వేయబోతున్నాము... మన మహిళా సంఘాలన్నీ మనకు మద్దతుగా ఒక్కరోజు నిరాహార దీక్ష చేస్తున్నారు... అలాగే రేపు సిటీ బంద్‌కు పిలుపునిస్తున్నాము. ఈ విషయం పై అసెంబ్లీలో తీర్మానం పెట్టాలని, ఛలో! అసెంబ్లీ కార్యక్రమాన్ని తీసుకురాబోతున్నాము. అలాగే రేపు రాబోయే ఎన్నికలలో మనకు మద్దతు ఇచ్చిన వారికే, మన ఓట్లు వేస్తామని మనం గట్టిగా చెప్పాలి.”

‘ఏంట్రా దేవుడా!... ఇదేదో పెద్ద విషయమే అయ్యుంటుంది...’అనుకున్నాను.

ఈ లోగా అయ్యగారు అర్చన మొదలు పెట్టారు.

కార్తీక్ అలియాస్ డాక్టరుబాబు... నామ దేహస్య, ధర్మపత్ని దీప నామ దేహస్య సహా కుటుంబా నామ క్షేమ,స్థైర్య, ధైర్య, అభయ ఆయురారోగ్య అష్టైశ్వర్యాభి వృద్యర్థం...” మంత్రాలు చదువుతున్నాడు పూజారి.

“పంతులుగారు!” గట్టిగా అరిచారెవరో!

“అపచారం... అపచారం! దీప వ్యవహార నామం వంటలక్కఅండి, ఆపేర అర్చన చేయండి” అంది.


“అవును పూజారిగారు! వారిద్దరూ కలిసేలా గట్టిగా మంత్రాలు చెప్పి పూజ చెయ్యండి!” అన్నారు మరొకరు.


“చిత్తం! చిత్తం!!” అలాగే అన్నాడు పూజారి.

“ఓసో...స్ దీని సిగతరగ మంత్రాలకు సింతకాయలు రాల్తాయా పంతులు! నాయాల్ది ఆ మోనితను అమ్మోరు తల్లి ముందు నిలబెట్టి నాయాల్ది ఎర్రగా కాల్చిన గడ్డపార చేతులతో దూపియ్యాల...అప్పటికైనా నిజం చెప్పుద్దా సరే సరి... లేదా నాయాల్ది నెత్తురు కక్కుకొని సస్తది. దెబ్బకు దయ్యం వదులుద్ది....” అన్నాడు గుంపులో వ్యక్తి.

“లేదు!లేదు!! ఒక గుండె డాక్టరైయుండి! డాక్టరుబాబు ఒక ఆడదాని గుండె కోతను అర్థం చేసుకోలేక పోతున్నాడు?... అసలు ఆయన గుండె డాక్టరేనా... ఆయన మీద ఒక ఎంక్వైరీ వేసి, నిజాలు నిగ్గుతేల్చాలి” అంది మరో ఆవిడ ఉక్రోశంగా.

“ఇవన్నీ మేము నమ్మం! అసలు ఒక డాక్టరై వుండి, తనకు పిల్లలు పుడతారా లేదా? అనే విషయం తెలియలేదంటే, ఇది డాక్టరు వృత్తికే అవమానం అందుకే, మా విజ్ఞానసమితి ఆయన మీద డాక్టర్స్ కౌన్సిల్లో... అదే విధంగా మానవ హక్కుల కమీషనరేట్లో ఫిర్యాదు చేయ




బోతున్నాము." అన్నాడు ఒక విజ్ఞాన వేదిక సభ్యుడు.

"అయ్యా! కాస్తా తప్పుకొండయ్యా... గత నెల రోజులుగా మా ఆవిడ డాక్టర్‌బాబు, వంట లక్కలు కలవాలని ఉపవాస దీక్ష చేస్తుంది. లేవలేక కూర్చోలేక పోతుంది. కాస్తా దానిని ముందుకు రానియ్యండి బాబు!...మీ అందరిని చూస్తే దానికి కాస్తా గుండెధైర్యమైనా వస్తుంది! లేకుంటే దానికి నూకలు చెల్లిపోయేట్లున్నాయి బాబు..." అన్నాడు దీనంగా ఓ భర్త.

"అరె చల్!... ఎందయ్యా! పూజలు గీజలు నన్నొదలండి, ఆ మోనితను ఒక్క వేటుతో రెండు ముక్కలు చేసి జైలుకు పోతా... ఎహే! వదలండి..." అంటు గుంజు కుంటున్నాడు తాళ్లతో గుడి స్థంబానికి కట్టేసి ఉంచిన, బుగ్గ మీద పెద్ద కత్తిగాటుతో, ముఖమంతా అంబోరు మచ్చులతో, గుబురు మీసాలతో చేతిలో కత్తితో వున్న ఒక రౌడీబాబాయి.

"అరె... భాయ్! ఆ మోనిత తల తెచ్చిన వారికి కోటి రూపాయల ఇనాం ఇస్తా!! వాళ్ళ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటా" అని ప్రకటించాడొక సేట్ చమన్ లాల్జీ.

"వద్దు!! వద్దు!! అలాంటి హింసా మార్గాలు వద్దు... అహింసా పరమోధర్మహా! మనమంతా గాంధీమార్గంలో పోరాడుదాం! తప్పక న్యాయం జరుగుతుంది. అంతిమ విజయం మనదే, ఎవ్వరూ నిరాశ నిస్పృహలకు గురి కావద్దు.



## కార్టూనిస్ట్ ఎమ్.రాముని అభినందించిన రాష్ట్రమంత్రి

**తూర్పుగోదావరి జిల్లా అమలాపురం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయ జాతీయ ముగింపు వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రివర్యులు శ్రీపినిపే విశ్వరూప్‌గారు కార్టూనిస్టు శ్రీ మాడా రాము కార్టూన్లను పరిశీలించి ప్రశంసించారు.**

ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దు." అని అందరిని శాంతిపచేస్తున్నాడొక పెద్ద మనిషి.

"లేదయ్యా! మన భక్తి నిజమైతే... ఇప్పుడే ఇక్కడ వర్షం పడి తీరాలి... వర్షం పడిందా వంటలక్క, డాక్టర్‌బాబు కలుస్తారు. లేదా..." మాట పూర్తి కాక ముందే...

ఎవరో మాటకు అడ్డుపడి–

"అయ్యో...అయ్యో...అంత మాటనకయ్యా! అంత మాటనకయ్యా... నా ప్యానం పోయే ట్టుంది. ఆల్లు కలవాలయ్యా! కలవాలి!! అమ్మా గంగానమ్మ తల్లి! నువ్వు సత్తెంగల్ల దేవతవే అయితే! వాన కురిపించమ్మా! గుండు కొట్టిం చుకొని, నీ మొక్కు తీర్చుకుంటాను తల్లి!" అంది ఓ భక్తురాలు.

"ఆc! వర్షం పడింది... వర్షం పడింది..." అంటూ మంచం మీద దొర్లుతున్న నన్ను మా ఆవిడ–

"ఏంటి పడేది?!...బారెడు పొద్దెక్కిన లెవటం లేదని మొఖాన నీళ్లు గుమ్మరించాను... అరిచింది చాలు గాని ఇక లేవండి" అంది.

అంటే ఇదంతా కలా!!


ఓహో ఇదంతా కార్తీకదీపం సీరియల్ గొడవన్నామాట.


వంటలక్కను.. డాక్టరు బాబును కలపడా నికి ఇదంతా జరుగుతుందా అనుకున్నాను.

ఇంట్లో... ఆఫీసులో... ఈ సీరియల్ గొడవ విని... విని... మైండ్ దొబ్బి... అదే కలగా వచ్చిందన్న మాట...

అనుకొని నవ్వుకున్నాను.


నవ్వొస్తే.... మీరూ నవ్వండి...



# టంగ్...టంగ్!

అభిమన్యు
9440204748



అది రంగనాయకి రెసిడెన్సీ. అది అయిదు ఫ్లోర్‌ల బిల్డింగ్. ఫ్లోర్‌కి పన్నెండు బ్లాకులు. అధునాతనంగా నిర్మించబడినది. అన్ని బ్లాకులు నిండిపోయాయి.

రాత్రి ఎనిమిది అయ్యింది... వాతావరణం ప్రశాంతంగా ఉంది. లైట్లు కూడా డిమ్‌గా వెలుగుతున్నాయి. అన్ని బ్లాకుల్లో టీవీ లు శక్తివంచన లేకుండా మ్రోగుతున్నాయి.

దొరబాబు గేటు దగ్గర ఆగి లోపలికి తొంగి చూసాడు.

వాచ్‌మేన్ టీవీ చూస్తున్నాడు రిలాక్స్‌గా.

దొరబాబు వడివడిగా అడగులేసుకుంటూ మూడో ఫ్లోర్‌కి చేరుకున్నాడు.

దొరబాబు వృత్తి దొంగతనం. గజదొంగ గంగులు కొడుకు. వీడు హైటెక్ దొంగ. జీన్స్‌ఫేంట్, టీషర్టు వేసుకున్నాడు.

దొరబాబు 303 ఫ్లాట్ దగ్గరికి వెళ్ళాడు. కారిడార్‌లో లైట్లు మిణుకు మిణుకుమని వెలుగుతున్నాయి. అది ఎస్.ఐ. సన్యాసిరావు ఫ్లాట్ అని దొరబాబుకి తెలియదు. దొంగోడికి ఎవరిల్లు అయితేనేం దోచుకోవ డానికి.... దోమకి ఎవరైతేనేం కుట్టడానికి అన్నట్లు!

హేండిల్ పట్టి మెల్లగా తిప్పి... తలుపు నెట్టాడు.

నెమ్మదిగా తెరుచుకుంది. లోపల తలుపుకి బోల్ట్ బిగించలేదు చారుమతి. ఎందుకంటే ఆ టైమ్‌కి ఎస్.ఐ. గారు వస్తారు. సీరియల్స్ చూడడంలో మునిగిపోయి, తలుపు తీయడానికి బద్ధకించి అలా అరేంజ్ చేసింది చారుమతి ఎప్పటిలానే.

దొరబాబు తల లోపలికి పెట్టి తొంగి చూసాడు. హాలులో సోఫాలో కూర్చొని టీవీలో వస్తున్న 'చెల్లికి పెళ్లి మళ్ళీ మళ్ళీ' సీరియల్ సీరియస్‌గా చూస్తోంది చారుమతి. ఆమె చేతిలో 'కుర్‌కురే' ప్యాకెట్ ఉంది. 'కుర్ కుర్' మని శబ్దం వచ్చేలా తింటుంది. సీరియల్ మధ్యలో ప్రకటనలు వచ్చినా ఆమె తల తిప్పడం లేదు. శరీరం కదల్చడం లేదు.

తలుపు తీసిన శబ్దం విని– "వచ్చారా!... ఆ గదిలో టవల్ వుంది. వెళ్లి స్నానం చేసి రండి!" అంది తల తిప్పకుండానే చారుమతి.

దొరబాబు కాసేపు బిత్తరపోయి నెమ్మదిగా పిల్లిలా వంగి ఆ గదిలోకి వెళ్లాడు. ఆ గదిలో బెడ్‌ల్యాంప్ వెలుగుతోంది.



దొరబాబు గదినంతా కలయజూసాడు... తనకు కావలసిన బీరువా తాళాల కోసం. అయితే అంతగా శ్రమించకుండానే తాళాలు బీరువాకి తగిలించి ఉన్నాయి. చాలామంది ఇళ్ళల్లోలానే.

నెమ్మదిగా బీరువా తెరిచాడు దొరబాబు.

"స్నానం ఇంకా అవలేదా! తొందరగా రండి. ఆకలి వేస్తోంది." అంది చారుమతి.

దొరబాబు తుళ్లిపడ్డాడు. మరుక్షణం నిభాళించుకుని, బీరువాలోని నగలు, డబ్బు, ఓ నాలుగు పట్టుచీరలు భుజానికి తగిలించుకున్న బాగ్‌లో వేసుకున్నాడు. వెనుదిరిగాడు.

చారుమతి అలవోకగా తల తిప్పి చూసింది బెడ్‌రూమ్ వైపు. ఎవరో ఉన్నట్లుగా అనిపించింది. బాత్‌రూమ్ వైపు చూసింది. బాత్‌రూమ్ తలుపులు తెరిచి ఉన్నాయి.

'ఓహో ఈయనే' అనుకుని... 'ఈయన గారికి బాత్‌రూమ్ తలుపులు వేయడం అల వాటు లేదుగా!' అనుకుని టీవీ వైపు చూస్తూనే-


"ఏమండీ!..." అని పిలిచింది.

ఆ పిలుపుకి గదిలోంచి బయటికి రాబోతున్న దొరబాబు చటుక్కున ఆగిపోయాడు.

అప్పుడే తలుపు తీసుకుని వచ్చాడు ఎస్.ఐ. సన్యాసిరావు బయటినుంచి.

"అదేంటి!?...అలాగే ఉన్నారు?" అని ఆశ్చర్యపోయింది చారుమతి.

"ఏ సీరియల్ చూస్తున్నవేంటి?! నేను ఇదే




రావడం! అయినా నా ఇంటికి ఎవడొస్తాడే?" అని గదిలోకి వెళ్లాడు సన్యాసిరావు.

"ఎంతసేపూ నా సీరియల్స్ మీదే ఏడుపు!" అని సీరియల్ చూడసాగింది చారుమతి.

అయినా ఆమె మదిలో 'ఎవరొచ్చారు? ఎవరైనా వచ్చారా!?' అనే అనుమానం కలిగింది.

రాత్రి పది అయ్యింది. భోజనం చేసి సన్యాసిరావు ఏ.సి.ఆన్ చేసి బెడ్‌మీద వాలాడు.

బీరువా వెనుక నక్కి ఉన్నాడు దొరబాబు. పని కట్టుకుని చూస్తే తప్ప కనిపించడు.

ఎస్.ఐ.గారు గుర్రు పెట్టి నిద్రపోయారు.

దొరబాబు నెమ్మదిగా బీరువా వెనకనుంచి బయటికి వచ్చాడు. హాలులో టీవీ వెలుతురు తప్ప ఇంకేం లేదు. 'నిను వీడని నీడ' హర్రర్ సీరియల్ ముడుచుకుని చూస్తోంది చారుమతి.

టీవీ లోంచి 'టంగ్...టంగ్!' మని మ్యూజిక్ వస్తోంది. దానికి అనుగుణంగా అడుగులేసుకుంటూ తలుపు దగ్గరికి వెళ్లాడు దొరబాబు.


ఏదో నీడ అలా కదిలి వెళ్ళినట్లు అనిపించింది చారుమతికి.


దొరబాబు తలుపు బోల్ట్ తీసాడు. మరుక్షణం వాడి నెత్తిమీద 'ఠంగ్' మని శబ్దం వినిపించింది. తడుముకుని తల తిప్పి చూసాడు.

ఎదురుగా చారుమతి భారీ కాయంతో... చేతిలో పెద్ద గరిటెతో వుంది. అది చూసి 'కెవ్వు' మని కేక వేసి గుడ్లు తేలేసాడు దొరబాబు.

ఆ కేకకి గుర్రుపెట్టి నిద్రపోతున్న ఎస్.ఐ. సన్యాసిరావు తుళ్లిపడి లేచాడు. "హేండ్సప్!... హేండ్సప్!!." అని అరుచుకుంటూ పరుగెత్తుకుంటూ వచ్చాడు.

దొరబాబు దొరికిపోయాడు.



# ‘సీ’రియల్ చూపులు



బుద్ధవరపు కామేశ్వరరావు
9848047322

ఆరోజు పీకపాటి ఏకాంబరం ఇంట్లో అతని ఏకైక కుమార్తె పీకపాటి పావని ఉరఫ్ పీపాకి పెళ్లి చూపులు. దీపంలా చక్కటి రూపంలో ఉండే పావని, ఈ నాలుగేళ్ల నుంచి ఇంటి పట్టునే ఉండి, టీవీల్లో వచ్చే అన్ని సీరియల్సునూ చిరుతిళ్లు తింటూ విసుగూ విరామం లేకుండా చూస్తూ ఉండడం వలన నిజంగా పీపాలాగే తయారయ్యింది.

“ఎందుకు అలా ‘సీతమ్మ వాకిట్లో సీమకుక్క’ సీరియల్ లోని ‘సీతయ్య’ లా అటూ ఇటూ తిరుగుతున్నారు. లోపలకి తగలడండి. వచ్చిన పెళ్లివారు, లోపలికి రాకుండా వెనక్కి పోతారా ఏమిటి?” సున్నితంగా భర్తను కేకలేసింది భార్య పీతాంబరి.


“ఎందుకు అలా ‘నోరులేని ఆడది’ సీరియల్‌లోని ‘గయ్యాళిపెళ్లాం’లా అరుస్తావ్? అది సరేకానీ, కనీసం ఈ పెళ్లిచూపులలోనైనా పిల్ల నోరు కొంచెం అదుపులో ఉండేలా చూడవే. నా బాధ అర్థం చెసుకోవే!” పీతాంబరిని బతిమాలాడు ఏకాంబరం.

“ఏమండీ! నేనేమీ ‘చెప్పు కాటుకు కుక్క దెబ్బ’ సీరియల్‌లోని ‘జోడమ్మని’ ఏమీ కాను! అర్థంకాక పోవడానికి. దీని పెళ్లి చూపుల వ్యవహారం ఎప్పటికీ పూర్తికాని యావజ్జీవ సీరియల్ ‘జిడ్డు మూకుడు’లా సాగుతోంది అని నేనూ బాధపడుతున్నాను...” ఆందోళనగా చెప్పింది పీతాంబరి.

“ఔనౌను! ‘శత శునక సందడి’ సీరియల్ లోని ‘డాగేశ్వరిలా’ 105 సంబంధాలు ఇది తిరస్కరించింది. ఓ రెండు మటుకు దీని సీరియల్స్ పిచ్చి వినలేక పాపం వాళ్ళే వద్దనుకున్నారు. ఔనూ! ఇంకా ఏం చేస్తోంది ఆ గదిలో? త్వరగా తెమలమను!” చెప్పాడు ఏకాంబరం.

“ఏం చేయడమేంటండీ? ‘నాకు ఈ మొగుడొద్దు’ అనే సీరియల్ చూస్తోంది. అది సీరియల్స్ చూడడం మాట దేవుడు ఎరుగు ఆ పిచ్చి నాకు కూడా అంటించింది. కనీసం ఈ సంబంధం అయినా కుదిరితే 108 సార్లు ఆయన చెప్పిన పూజలు చేయిస్తానని ఆ ‘దీపం’ టీవీలో వచ్చే ‘పాపేశ్వర సిద్ధాంతి’ గారికి ఫోన్ చేసి మరీ చెప్పానండీ” నేత చీర కుచ్చిళ్ళు సర్దుకుంటూ చెప్పింది పీతాంబరి.


✦ ✦ ✦



ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పిల్లను చూసుకోవడానికి వచ్చారు మగపెళ్లివారు.

సన్నగా, గెడకర్రలా ఉండే పెళ్లికొడుకు మూరేళ్ల తరుణ్, గట్టిగా గాలి వీస్తే గగనంలోకి ఎగిరిపోయేంత బక్కపలచగా ఉన్న తండ్రి బలవర్ధనరావు, అలాగే బాబ్డ్‌హెయిర్‌తో ఉన్న తల్లి కేశవర్ధిని వెంటరాగా, ముక్కులకు మాస్కులతో, చేతులకు తొడుగులతో వచ్చారు...అంత రిక్షం నుంచి ఊడిపడ్డ అతిథుల్లా!

శానిటైజర్‌తో పరిశుద్ధ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత మొదలైంది పెళ్లి చూపుల తతంగం.




✦ ✦ ✦

పెళ్లికూతురుని తీసుకుని నత్త నడకలా సాగుతున్న తెలుగు సీరియల్స్‌లా నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చింది పీతాంబరి.

ఆమె చీరను చూసిన పెళ్లికొడుకు తల్లి–

"ఏమండీ ఒదిన గారూ! మీరు కట్టుకున్న ఆ నీలం చీర 'బక్కమొగుడు' సీరియల్‌లో 'గజలక్ష్మి' కట్టినదేనా?" ముక్కుమీద ముసుగు తీసి అడిగింది కేశవర్ధిని.

"లేదు ఒదిన గారూ! ఇది 'అంగోస్త్రం' సీరియల్లో 'నాగాంబరి' కట్టుకున్నది. ఇది బొందనా సిస్టర్స్ షాపులో ఉంటే ముచ్చటపడి కొనుక్కున్నాను." చెప్పింది పీతాంబరి.

"ఒదిన గారూ! నేను కట్టుకున్న ఈ చీర 'ముట్టుకుంటే ముష్టిచీర' ప్రోగ్రాంలో పాల్గొని గెలుచుకున్నది తెలుసా?" గొప్పగా చెప్పింది కేశవర్ధిని...తన చీరను చూపిస్తూ.

"ఔనా! మా అమ్మాయి పావని కూడా ఇలాగే 'తీసుకుంటే తుండుగుడ్డ' ప్రోగ్రాంలో పాల్గొని ఓ గుడ్డముక్క తెచ్చుకుంది" కూతురు గురించి నోరు జారింది పీతాంబరి.

"అబ్బో! ఇంకేం... అయితే మీ అమ్మాయి టీవీ ప్రోగ్రాములు బాగానే ఫాలో అవుతుందన్న మాట" సందేహాన్ని వ్యక్తం చేసింది కేశవర్ధిని.


"ఔనండీ! నేను ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ..." అంటూ మూతి ముసుగు తీసి చెప్పబోతున్న పావని మూతికి మళ్లీ గుడ్డ బిగించిన ఏకాంబరం... "అమ్మ చెబుతుంది కదా! అ...మ్మ....చె...బు...తుం...ది..." అంటూ కూతురికి సర్ది చెప్పాడు.

"ఔనండీ ఒదిన గారూ! మా పావని టీవీల్లో వచ్చే ఏ సీరియల్ కూడా వదలదు... అంతెందుకు మా బంధువులు ఎవరైనా ఏ సీరియల్ అయినా చూడడం మిస్ అయితే మా అమ్మాయినే అడుగుతారంటే నమ్మండి" కూతురు గుట్టు విప్పేసిన పీతాంబరి వైపు కోపంతో తినేసేలా చూసాడు ఏకాంబరం.

"అబ్బో! అయితే మంచి అభిరుచే మీ అమ్మాయిది. ఔనూ మరి మా అన్నయ్య గారికి లేదా ఈ సీరియల్స్ పిచ్చి?" ఏకాంబరాన్ని ఉద్దేశించి అడిగింది కేశవర్ధిని.

"ఆయనా!... మా అత్తగారు కూడా టీవీకి ఆమడదూరంలో ఉంటారు ఒదినగారూ!... అందుకే మా పావనికీ ఆయనకూ రోజూ







‘ముఫ్టీవీ’ యుద్ధాలే అంటే నమ్మండి. ఔనూ మరి మా అన్నయ్యగారికి ఉందా ఒదిన గారూ! ఈ టీవీ పిచ్చి?” బలవర్ధన రావును ఉద్దేశించి అడిగింది పీతాంబరి.

“అయ్యో! లేకేం వదినగారూ... మొన్ననే ‘అడుక్కుంటే భిక్ష’ పోటీలో పాల్గొని పదో బహుమతి అడుక్కొచ్చారు!” గర్వంగా చెప్పింది కేశవర్ధిని.

అత్తగారూ, మావగారూ కూడా టీవీ పిచ్చోళ్లు అన్న విషయం తెలియగానే, ఆనందంతో ఉబ్బి రెండింతలైన పీపా–

“మరి మీ అబ్బాయి తరుణ్ టీవీలో ఏ సీరియల్స్ చూస్తారు ఆంటీ?...” అంటూ నాసికావస్త్రాన్ని తొలగించి గట్టిగా అడిగింది పావని.




“అబ్బే! మా తరుణ్‌కి సీరియల్స్ చూడడం అంటే మా చెడ్డ చిరాకు!” అని కేశవర్ధిని చెప్పిందో లేదో... వెంటనే–

“నో! సీరియల్స్‌ని సీరియస్‌గా తీసుకోని ఈ పెళ్లికొడుకు నాకొద్దు నాన్నా!” అంటూ మూతికి ఉన్న మాస్కును విసురుగా నేలకేసి కొట్టి, ఒక్క గెంతు గెంతి తన గదిలోకి వచ్చి పడింది పావని.

అంతే! వెంటనే యధాప్రకారం కోటు బొత్తాలు తెంపేసుకోవడానికి సమాయత్తం అయ్యాడు ఏకాంబరం... భార్య వైపు తినేసేలా చూస్తూ.

ఈలోగా...

“ఎందుకు అలా ‘గెంతితే తంతా’ సీరియల్‌లో ‘గెంతెమ్మలా’ గెంతుతూ వెళ్ళిపోయింది మీ అమ్మాయి?” హాశ్చర్యపోతూ అడిగింది పెళ్లి కొడుకు తల్లి.

“ఎందుకేమిటి తల్లీ! మా అమ్మాయికి టీవీ సీరియల్స్ పిచ్చి. ఆ పిచ్చి లేని వాళ్లని ఇది చేసుకోదు. దీని పెళ్లి చూపులు సీరీస్‌లో మీది 108వ ఎపిసోడ్” ఉడికిపోతూ చెప్పాడు ఏకాంబరం, కోటు బొత్తాలు ఊడదీసుకుంటూ.

“ఓస్! అంతేనా... ఏదో అనుకున్నా! ఇంకేం మరి గంతకు తగ్గ బొంత దొరికింది. మా అబ్బాయికి సీరియల్స్ చూడడం చిరాకు అన్నా కానీ, తీయడం చిరాకు అని చెప్పలేదుగా...” అసలు విషయం చెప్పింది కేశవర్ధిని.

అంతే! ఆ మాట విని, ఆనందంతో గోడకు చెవులు ఆనించింది పావని.


“ఏమిటి ఒదిన గారూ! మీరు అంటున్నది? అబ్బాయి సీరియల్స్ తీస్తాడా?” తరతరాలుగా సాగుతున్న ఓ సీరియల్ ఆ రోజుతో సడన్‌గా అయిపోతే ఎంత ఆశ్చర్యపోతారో... అంత ఆశ్చర్యంగానూ అడిగింది పీతాంబరి.

“ఆశ్చర్యపోకండి! మీరు విన్నది నిజమే. మూతశ్రీ పేరుతో సీరియల్స్ నిర్మించేది మా తరుణే. అయితే వాడు తీసిన సీరియల్స్ పేర్లు చెబితే ఎవరూ పిల్లని ఇవ్వడం లేదు. అందుకే మీకు ఈ విషయం తెలియకుండా జాగ్రత్త పడ్డాం!” అంటూ చెప్పిందా తల్లి.

ఈ విషయం విన్న పావని ఒక్క గెంతులో హాల్లోకి వచ్చి, పెళ్లికొడుకు ఎదురుగా నిలబడి–

“మూత గారూ! మూత గారూ! మీరు తీసి, మోత మోగించిన ఆ సీరియల్స్ పేర్లు చెప్పరా? ప్లీజ్!!” అడిగింది గారంగా.

“అవి... మొన్నటి వరకూ ‘గండం టీవీలో’ ప్రసారం అయిన ‘పెటాకులైన పెళ్లి’, ‘చావు కొచ్చిన కళ్యాణం’ సీరియల్స్, ప్రస్తుతం ‘రక్తి టీవీలో’వస్తున్న ‘పెళ్లాం కంటే దెయ్యం నయం’, ‘విడాకులంటే మోజు’ సీరియల్స్ నేను నిర్మించినవే!” గర్వంగా చెప్పాడు తరుణ్.



ఈ సీరియళ్ళ పేర్లు విన్న పావని బామ్మ, మూతికి కట్టిన గుడ్డను, తలమీద చీరను సవర దీసుకుంటూ, చెవులు మూసుకుంటూ– "శివ శివా!!" అంటూ గట్టిగా అరిచింది.

"అది డబ్బింగ్ సీరియల్ మామ్మగారూ! నేను తీయలేదు!" చెప్పాడు పెళ్లికొడుకు.

వెంటనే బామ్మ–"ఏం మాట్లాడితే ఏం ప్రమాదమో?" అని మూతికి గుడ్డ బిగించుకుంది.

"నాన్నా! ఇలాంటి పెళ్లి కొడుకు దొరకడం నెవ్వర్ బిఫోరూ ఎవ్వర్ ఆఫ్టరూ. నాకు ఈయన తెగ నచ్చేసారు దేవుడోయ్!" అంటూ తరుణ్ మీద పడబోయింది పావని.


వెంటనే తరుణ్ కూడా– "నాన్నా!... ఈ అమ్మాయి విషయంలో నాదీ సేమ్ డైలాగ్!" అంటూ ఆమెను పొదివి పట్టుకున్నాడు.

అప్పుడే రంగప్రవేశం చేసిన పంతులుగారు–

"ఇంకేం 'రూపులు కలిసిన బుజువేల?'... సీరియల్లోలాగా వీళ్ల అభిప్రాయాలు కలిసేయ్. మరెందుకు ఆలశ్యం? ఇవి మంచి ఘడియలు. తాంబూలాలు ఇచ్చేసుకోండి, తన్నుకోకుండా!" అన్నారు రెట్టించిన ఉత్సాహంతో.

"ఆగండి!" అంటూ గర్జించిన పావని అరుపుతో అంతా ఒక్కసారి ఉలిక్కిపడి, మళ్ళీ ఆమె వైపు చూసారు... మళ్లీ ఏం తేడా కొట్టిందిరా భగవంతుడా? అనుకుంటూ.

"కంగారు పడకండి! పెళ్లి ముహూర్తం మటుకు రాత్రి పన్నెండుగంటల తర్వాత ఉండాలి. నా సీరియల్స్‌కు ఆటంకం లేకుండా!" అంది సీరియస్ గా పావని.




తర్వాత ఎటువంటి ఆటంకాలు లేకుండా పెళ్లి తాంబూలాలు పుచ్చుకున్నారు ఇరు కుటుంబాలు.

"అయ్యా! కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. మరి నాకు సంభావణ ఇప్పిస్తే బయలు దేరుతా! నా ఫేవరేట్ టీవీ సీరియల్ వచ్చే టైం అవుతోంది!" అన్నారు పంతులు గారు.

"ఏవిటీ! మీరూ సీరియల్స్ చూస్తారా? ఏ సీరియల్ చూస్తారు?" ఆశ్చర్యంగా అడిగింది పీపా.


"నేను 'పిండం' టీవీలో వచ్చే 'పెద్దదినం' సీరియల్ మటుకు ప్రతిరోజూ తప్పకుండా చూస్తానమ్మా!'' చెప్పారు ముక్కు పొడి పీలుస్తూ.


"అలాగా! త్వరలో 'తర్పణం' టీవీలో రాబోతున్న నేను తీస్తున్న కొత్త సీరియల్ 'శవయాత్ర' తప్పకుండా చూడండి" రాబోయే సీరియల్‌కి అప్పుడే పబ్లిసిటీ మొదలెట్టాడు మూతశ్రీ, కాబోయే భార్య పీపా తన వంక ఆరాధనా భావంతో చూస్తుండగా!

"శుభకార్యంలో చావు కబుర్లు" ఏంటిరా అని మనసులో సనుక్కుంది బామ్మ. పైకి అంటే ఆ పేరుతో కొత్త అల్లుడు ఎక్కడ ఓ సీరియల్ తీసేస్తాడో అని.

ఆలశ్యమైనా మా పీపాకి తగిన మూత దొరికింది" అని ఏకాంబరం, పీతాంబరాలు...

"మా మూతకు సరిపడా పీపా దొరికింది" అని కేశవర్ధిని, బలవర్ధనరావులు ఒకేసారి అనుకున్నారు మనసులో.



# తీగపాకం

గంగాధర్ వడ్లమన్నాటి
9908445969



**"గురునాథం గారూ!" అని పిలవగానే, ఇద్దరు తల తిప్పి చూసారు....**

**"జి.గురునాథం గారూ... మిమ్మల్ని ఎం.డి. గారు పిలుస్తున్నారు" చెప్పాడు ఆఫీస్‌బాయ్ ఆ ఇద్దరిలో ఒకరి వంక చూస్తూ.**


**ఆ మాట వింటూనే, తుళ్ళిపడి, కాస్త నీళ్ళు నమిలి...**

"ఈ యం.డి వాళ్ళ నాన్నగారు, ఎంతో మంచి వ్యక్తి. ఈ చానల్‌లో నాకు సీరియల్స్ తీయడంలో ఎంతో స్వేచ్ఛ ఇచ్చారు. ఆయన తప్పుకున్నాక, వాళ్ళబ్బాయి యం.డి అయ్యాడు. ఈయన మరీ స్ట్రిక్టు అని అందరూ చెవులు కొరుక్కుంటున్నారు. ఈ సమయంలో, నన్ను ఉన్న పళంగా చానల్ ఆఫీస్‌కి రావాలని పిలిచాడు. ఏమంటాడో ఏమో" అనుకుంటూ వెళ్ళి, టిక్కు టిక్కుమని తలుపు తట్టి, చాంబర్‌లోకి అడుగుపెట్టాడు జి.గురునాథం.

"రండి! రండి!! మీరు తీస్తున్న డైలీ సీరియల్ తీగపాకంలో కొన్ని భాగాలు, ఇప్పుడే బలవంతంగా చూశాను".


"నచ్చాయా సార్!" అడిగాడు గురునాథం నవ్వుని చెవుల వరకూ సాగదీసి.

"ఏం నచ్చడం?! నా బొంద! ఒకడు కోపంతో ఇంకొకడ్ని కత్తితో కడుపులో పొడుస్తాడు. పొడిచిన వాడూ, ఆ కత్తి పోటు తిన్నవాడూ, ఇద్దరూ ఏదో కాకా హోటల్లో టీ తాగుతూ మాట్లాడుకున్నట్టు, 'ఎందుకురా నా పొట్టలో కత్తి గుచ్చావ్' అని ఒకడడిగితే, 'నా కత్తి పదును చూసుకుందామని' అని రెండోవాడు వెటకారంగా సమాధానం చెబుతాడు. 'పదును చూసుకోవడానికి వచ్చి పీకల మీదకి తెచ్చుకున్నావ్. నాకు కరోనా ముదిరింది. నువ్వే వచ్చి అంటించుకున్నావ్, అనుభవించు' అంటాడు రెండోవాడు. ఇలా ఇద్దరూ రెండు ఎపిసోడ్లు మాట్లాడుకున్నారు... అలాగే కోడలు, అత్తగారు జారి పడి పోవాలని మెట్లమీద నూనె పోసి గోతి కాడి నక్కలా ఎదురుచూస్తుంటుంది. మూడు ఎపిసోడ్ల తరువాత, ఆమె నూనె వేసిందని ఆ అత్తగారు కనిపెట్టేస్తుంది. దాంతో



ఆమె, కోడలు తినే అన్నంలో సున్నం కలుపుతుంది.” అని ఓ నిట్టూర్పు విడిచి–

“ఏవిటండీ! సీరియల్లో ఈ దారుణాలు... అలాగే ఎవరైనా ఇంటికి వచ్చిన వారిని క్షేమ సమాచారాలు అడుగుతారు. కానీ మీ సీరియల్లో, ఇంటికి రావడమే ఆలస్యం అన్నట్టు, తన స్నేహితురాలు వచ్చీ రాగానే ఇల్లు చూద్దువుగాని రా అంటూ ఆమెని ఇల్లంతా తిప్పి, తిప్పి, ఆమె ఓపికని పిప్పి చేస్తుంది. ఆఖరికి వాళ్ళు పెంచుకునే కుక్కపిల్ల ఏ బ్రీడో, అది ఏం తింటుందో... దాని తోక వంకరగా లేక పోవడానికి కారణాలన్నీ వివరిస్తుంది. తర్వాత వాళ్ళ పనిమనిషి పనితనాన్ని గురించి చెబుతుంది... తర్వాత ఎదురింటి వాళ్ళ పొగరు గురించీ, పక్కింటి వాళ్ళ వగరు గురించీ వివరంగా చెబుతుంది. వీటన్నిటినీ అయిదు ఎపిసోడ్లు చూపించారు. ఆ తరువాత వంట చేద్దాం పద అంటుంది... ఇదేదో వంటల ప్రోగ్రాంలాగా, బెండకాయ్, బెల్లం పచ్చడి చేయడం మొత్తం ఎపిసోడ్ అంతా చూపించారు. ఇక చిన్న పిల్లలు, పెద్ద ముదకల్లా, ప్రేమించడం గురించి పక్కింటి అమ్మాయికి సలహాలిస్తారు... ఇంకా దారుణం ఏంటంటే, పడవ ప్రమాదంలో చనిపోయిన పరంధామయ్య పాత్రని, టీయార్పి తగ్గిపోతుందని ఎవరో తల మాసినోడు చెప్పాడని తిరిగి బ్రతికించారట!”




“తప్పేవుంది సార్?” నసిగాడు గురునాథం.


“బ్రతికించడం తప్పు కాదు. కానీ అంతకు ముందే ఆటో యాక్సిడెంట్‌లో అతని చేతులు చచ్చుబడ్డాయి అని చూపించారు. అలాంటప్పుడు ఆ వ్యక్తి, ఆ నది ఈదుకుంటూ ఒడ్డుకు ఎలా రాగలడు? అని కొంచెం అయినా ఆలోచించారా?” అడిగాడు మధు.


నాలుక్కరుచుకున్నాడు గురునాథం.

“సీరియల్‌ని చక చకా పరిగెత్తించకపోయినా, కనీసం చక్కగా నడిపించాలి. కానీ ఇలా దేకించకూడదు.”

“ఇదొక్క తప్పు పట్టుకుని, నన్నిలా అడ్డంగా నిలదీయడం ఏం బాలేదు సార్!” బుంగమూతి పెట్టాడు గురునాథం.

“ఒకటైతే, నేనూ ఏం అనేవాడ్ని కాదు. మీరు తీస్తున్న సీరియల్ నిండా తప్పులే. మా చానల్ పరువుని పరుపులా చింపేస్తున్నారు. క్యాన్సర్‌తో సంవత్సరంగా మంచం పట్టిన పేషెంటు అంటూ దుక్క పోతులా ఉన్న వాడిని చూపించారు. వాడి మొహంలో కనీస నీరసం లేదు. తల్లి పాత్ర చేస్తున్నావిడ, పూర్తి మేకప్‌తో లిప్‌స్టిక్ వేసుకుని, మంచి నగలు పెట్టుకుని, వంట గదిలో వంట చేయడం... ఇది పక్కన పెడితే, మీరు డైరెక్ట్ చేస్తున్న మరో వీక్లీ సీరియల్, మంటెక్కిన గుండె, రెండువేల ఎపిసోడ్లు అయిపోయాయి సరే... అసలు సీరియల్‌లో కథ ఎక్కడి వరకూ వచ్చిందో తెలుస్తుందని, కథ చదివాను. అసలు ఇందులో ‘కథ’ అనే వస్తువేదైనా ఉందా అసలు ఇందులో!... ఇప్పటికే ఈ సీరియల్ రెండు వేల ఎపిసోడ్లు పూర్తి చేసుకుంది. నీవు తీస్తున్న విధానం



చూస్తుంటే మరో పాతికవేల ఎపిసోడ్లు తీసేసేటట్లు ఉన్నావు!" చెప్పాడు మధు పళ్ళు కొరికేస్తూ వ్యంగ్యంగా.

"అక్కరలేదు సార్!... పదిహేనువేల ఎపిసోడ్లలో చేసేద్దాం." చెప్పాడు గురునాథం.

"కుదరదు! అంత సమయం నేను మీకివ్వలేను. మహా అయితే కొన్నివందల ఎపిసోడ్లలో సీరియల్ అయిపోవాలి!" చెప్పాడు.

"సార్! ఈ సీరియల్ అయిపోతే మీరు చాలా బాధపడి పోతారు. ఈ సీరియల్ టి.ఆర్.పి రేటింగ్స్, రేస్ గుఱ్ఱాల్లా దూసుకుపోతున్నాయి. పైగా ఈ సీరియల్‌ని నేను ఎంతో కష్టపడి, ఓ శిల్పంలా చెక్కుతున్నానో తెలుసా సార్! " చెప్పాడు కాస్త గర్వంగా.

"మీరు చెక్కుతున్న శిల్పం అల్పంగా అనిపిస్తోంది నాకు. ఏ వృక్షం లేనపుడు అముదం వృక్షమే మహావృక్షం అన్నట్టు... ఈ సీరియల్‌కి టీయార్పీ వస్తోంది. నాకు టీయార్పీ మాత్రమే ముఖ్యం కాదు. సీరియల్ గమనం, అందులో ఏం చెబుతున్నాం...అనేది కూడా ముఖ్యమే!! కనుక మిగతా వారిని చూసి నేర్చుకోండి. అలానే ప్రస్తుతం నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇకనుండి మన చానల్లో, సీరియల్స్ అన్నీ ముందుగానే... ఇన్ని భాగాలు అని చెప్పేసి మొదలు పెడదాం. డైలీ సీరియల్ అయితే మూడు వందల ఎపిసోడ్స్ మించి ఉండకూడదు. అలాగే వారం, వారం ప్రసారమయ్యే సీరియల్స్ అయితే, రెండు వందల ఎపిసోడ్స్‌కి మించకుండా ఉండాలి." అని మధు చెబుతుండగానే అతని సెల్ ఫోన్ మోగింది.

తీసి "హలో" అన్నాడు.

అవతలి వారు చెబుతున్నది వింటూనే అతని మొహం కారం రంగులోకి మారింది. "ఓకే! అర్థం అయింది" అని ఫోన్ పెట్టేసి...

"జింగిల్‌జిల్ టీవీ చానల్ ఎమ్.డి ఫోన్ చేసాడు. వాళ్ళ 'సాగే జీవితం' సీరియల్‌ని మీరు కాపీ కొట్టి, తీగపాకం పేరుతో తీస్తున్నారని అతను మండిపోతున్నాడు..." అసహనంగా చెప్పాడు మధు.


"అయ్యో! అది అబద్ధం సార్! మీ అమ్మగారి మీదొట్టు. నేను ఆ సీరియల్‌ని కాపీ చేయలేదు సార్!"

"అలాగా? మరి అచ్చం ఆ సీరియల్‌లానే ఉందంటున్నాడే..." చెప్పాడు మధు.


"ఏమో సార్! ఆ సీరియల్ తీసినోడు కూడా, కథని... 'స్టిక్కీ జెల్' అనే ఇంగ్లీషు నవల నుండే కాపీ చేసుంటాడు దరిద్రుడు" అని ఆవేశంగా చెప్పి... నాలుక్కరుచుకున్నాడు గురునాథం.


మరుక్షణం తేరుకుని, "సార్! ఆ ఇంగ్లీషు నవలంతా కాపీ చేయలేదు సార్... కొంత వరకే..." సణిగాడు బేలగా.

ఆ మాట వింటూనే పళ్ళు పట పటా కొరికేసి– "మన చానల్ నిబంధనలు తెలిసి కూడా ఇంతకి తెగించారన్న మాట. నేను ఇప్పుడో నిర్ణయానికి వచ్చాను. మీ సీరియల్ డైరక్టర్ ఉద్యోగం ఊడపీకాను. కాపీ చేసినందుకు మాత్రమే కాదు. కాపీ కథను కూడా ఇంత సాగదీసి, ఇంత దరిద్రంగా తీసినందుకు!" చెప్పడంతో ఏమనాలో తెలియక తెల్ల మొహం వేసాడు జిగురునాథం.... సారీ జి.గురునాథం!!





కార్టూన్ ఫీచర్స్


టింకు...
—Krishna
ఒరేయ్ టింకూ.. ఏంచేస్తున్నావ్రా..??
తలస్నానం చేసి కార్తీకదీపం పెట్టుకోమన్నావ్‌గా...
..పెట్టుకున్నా..!!
కార్తీకదీపం
Krishna


చిత్రహాసం
గాంధీ
పెద్దగా తెలివితేటలివాడైనా సినిమాకథ తయ్యారు-చేస్కోవచ్చుగానీ, దాన్ని హీరోకో ప్రొడ్యూసర్‌కో చెప్పి ఒప్పించడానికి మాత్రం చాలా తెలివి వుండాలి!
సినిమాథియేటర్
గాంధీ


ఆఫీస్ టూన్స్
naagisetty..
మా కంపెనీలో ఆడలేడీసే ఎక్కువ..
లాభం
ఉత్పాదకత
అందుకే ఓ ఉపాయం పన్నాం.. వీరికి రోజుకు రెండు గంటలు టీవీ సీరియల్సు చూడ్డానికి అనుమతించాం!
అలాగే ఓ నాలుగ్గంటలు ఎక్కువ పని చేయించుకుంటున్నాం.. ఇదే మా లాభాల రహస్యం..
naagisetty..


మిస్టర్‌కాక్
ఈ ఏడుపు సీరియళ్ల పుణ్యమా.. మనకు ఈ ఏడాది నీటికొరత తీరిందిరా - పిల్లకాక్!!





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P






With Jaquar Taps

Best Cartoon of the Month




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

# కార్టూనిస్టులకు, కార్టూన్ ఇష్టులకు ఒక శుభవార్త...!

7గురు ప్రముఖ కార్టూనిస్టుల 19పుస్తకాలు ఒకేసారి ఒక్కచోటునుంచే మీకు లభించే సదుపాయం మీకు అందిస్తున్నాము..

**మొత్తం సెట్ ధర: 2,310రూ.లు**

**20% డిస్కౌంటు తర్వాత 1,850రూ.లు**




మొత్తం సెట్ తీసుకుంటే మీకొచ్చే లాభం 20% డిస్కౌంటు ప్లస్ రెండు కార్టూన్ పుస్తకాలు ఉచితం ప్లస్ పోస్ట్ ఖర్చులు మేమే భరించి మీ ఇంటి గుమ్మం వద్దకు చేరుస్తాము. ఇందులో మీకు ప్రత్యేకంగా ఏ కార్టూనిస్ట్ పుస్తకాలయినా కావాలంటే వాటి పోస్ట్ ఖర్చులు భరించి పంపుతాము. కింద ఇచ్చిన పుస్తకం ధర ప్రకారం గూగుల్ పే గానీ, బ్యాంకు అకౌంటుకు గానీ డబ్బు పంపిన వెంటనే మీకు పుస్తకాలు పంపిస్తాము.

1. బాచి కార్టూన్లు-1 :150రూ.లు
2. బాచి కార్టూన్లు -2 : 100రూ.లు
3. బాచి కార్టూన్లు -3 : 100రూ.లు
4. బాచి తీన్‌మార్ కార్టూన్లు : 150రూ.లు
5. రామకృష్ణ కార్టూన్లు 1: 150రూ.లు
6. రామకృష్ణ వేమన కార్టూన్లు : 150రూ.లు
7. లేపాక్షి నవ్వొచ్చే కార్టూన్లు-1 : 120రూ.లు
8. లేపాక్షి నవ్వొచ్చే కార్టూన్లు-2 : 120రూ.లు
9. సుభాని ఆదాబ్ హైదరాబాద్ : 250రూ.లు
10. సుభాని స్క్రీన్ టూన్స్ : 150రూ.లు
11. కామేష్ కార్టూన్లు-1 : 150రూ.లు
12. కామేష్ కార్టూన్లు-2 : 100రూ.లు
13. పద్మాదాస్ కార్టూన్లు-1 : 150రూ.లు
14. పద్మాదాస్ కార్టూన్లు-2 : 100రూ.లు
15. కమల్ కార్టూన్స్ : 150రూ.లు
16. కా6ర్టూనిస్టులు కార్టూన్లు : 100రూ.లు
17. కరోనా కార్టూన్స్ : 120రూ.లు







కిందివాటిలో దేనికైనాసరే డబ్బు పంపొచ్చు

Google pay
9848992433
A. Sreedhar

Bank Details
A. Sreedhar
State Bank of India
AP High Court Branch
Nelapadu, Amaravathi
A/C No. 52005823241
IFSC Code: SBIN0061328

కింది నెంబరులో సంప్రదించి వ్యక్తిగతంగా మీకు కావల్సిన పుస్తకాలు విజయవాడలోగానీ, హైదరాబాద్ లో గానీ పొందొచ్చు

**98489 92433**